మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com
Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY


మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 93 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 6 ఏప్రిల్ 2025 | వెల : 2-00




## 80 వేల సంఘాలకు
## రూ.8 వేల ఋణాలు

**కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్ధి**

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన పురపాలక శాఖ మంత్రి నారాయణ**

**స్వర్ణసాగరం అమరావతి**

మహిళా వ్యాపారాభివృద్ధిలో భాగంగా పలువురి లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన రూ. 143.55 కోట్లు, పీఎం స్వానిధి ద్వారా రూ. 2.21 కోట్లు రుణాలకు సంబంధించిన చెక్కును పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా శనివారం లబ్ధిదారులకు అందజేశారు. అంతేకాకుండా అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఇ%-% ఎంటర్‌ప్రెన్యూర్లకు (ప్రతి జిల్లా నుండి ఒక్కరికి) ప్రశంస, ఎక్సలెన్స్ సర్టిఫికెట్లు అందజేశారు. స్వయం సహాయక సంఘ మహిళల కొరకు అధికారిక వెబ్‌సైట్, మహిళాకాశం యాప్, పట్టణ నిరాశ్రయుల వసతి గృహం కొరకు - మిగతా3లో

# జన్మభూమిలా పీ4

**నాడు గ్రామాల అభివృద్ధి..**
**నేడు పీ4తో పేదలకు అండ**
**సమాజంలో ఎదిగిన ప్రతి ఒక్కరూ**
**బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి**
**సొంత కాళ్లపై నిలబడేలా సాయం చేయాలి**
**ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు**
**సమస్యలు ఏకరువు పెట్టిన పేదలు**
**ఆదుకుంటామన్న పారిశ్రామికవేత్తలు**
**ఓ సామాన్యుడి ఇంటికి చంద్రబాబు**
**స్వయంగా కాఫీ అందజేసిన సీఎం**



**స్వర్ణసాగరం అమరావతి**

ఆర్థికంగా ఎదిగిన ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనకు చేయూతనందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. గతంలో తాను జన్మభూమి కార్యక్రమం నిర్వహించి విజయం సాధించానని, తన పిలుపుతో పెద్దఎత్తున పారిశ్రామిక వేత్తలు, ప్రముఖులు గ్రామాలను అభివృద్ధి చేశారని అన్నారు. ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలతో తాను ముందుకు సాగుతానని, ఈ క్రమంలోనే పీ4 కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. సమాజంలో ఎదిగిన ప్రతి ఒక్కరూ వారి వారి స్థాయిలను బట్టి ఈ కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని, భవిష్యత్‌లో వారు సొంత కాళ్లపై నిలబడేలా సాయం చేయాలని అన్నారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్ల గ్రామంలో పీ4 కార్యక్రమం కింద ఎంపికైన కుటుంబాలు, పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 41 బంగారు కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేసే బాధ్యతను ఐదుగురు మార్గదర్శులకు అప్పగించే కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా బంగారు - మిగతా3లో



# వైసీపీకి కొత్త కష్టాలు

- కేంద్రానికి ఆ పార్టీ వ్యతిరేకమైంది. ఇందుకు వక్ఫ్ సవరణ బిల్లు కారణమైంది.
- కేంద్ర ప్రభుత్వం గత కొద్ది రోజులుగా ఈ బిల్లు సవరణకు ప్రయత్నిస్తూనే ఉంది
- కానీ ఎట్టకేలకు అది సాకారం అయ్యింది
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం వ్యతిరేకించడంతో పాటు వ్యతిరేకంగా ఓటు వేసింది కూడా. సహజంగానే ఇది కేంద్రానికి మింగుడు పడని విషయం
- అందుకే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్రం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది
- ఈ పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ లో సైతం ఆందోళన వ్యక్తం అవుతోంది

**స్వర్ణసాగరం విజయవాడ**

వైఎస్సార్ కాంగ్రెస్పార్టీకి కొత్త కష్టం ప్రారంభమైంది. కేంద్రానికి ఆ పార్టీ వ్యతిరేకమైంది. ఇందుకు వక్ఫ్ సవరణ బిల్లు కారణమైంది. కేంద్ర ప్రభుత్వం గత కొద్ది రోజులుగా ఈ బిల్లు సవరణకు ప్రయత్నిస్తూనే ఉంది. కానీ ఎట్టకేలకు అది సాకారం అయ్యింది. పార్లమెంటు ఉభయ సభల్లో సైతం ఆ బిల్లు ఆమోదం పొందింది. అయితే ఏపీకి సంబంధించి టిడిపి తో పాటు జనసేన మద్దతు తెలిపాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం వ్యతిరేకించడంతో పాటు వ్యతిరేకంగా ఓటు వేసింది కూడా. సహజంగానే ఇది కేంద్రానికి మింగుడు పడని విషయం. అందుకే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్రం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ లో సైతం ఆందోళన వ్యక్తం అవుతోంది. పాత కేసులను తిరగతోడే అవకాశం ఉంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే వైసీపీపై విరుచుకుపడుతోంది. దీనికి కేంద్రం తోడైతే ఇబ్బందికర పరిస్థితులు తప్పవు.వాస్తవానికి 2014 నుంచి వైయస్సార్ కాంగ్రెస్ - మిగతా3లో

# ఆస్తులపై అందుకే షర్మిల దుష్ప్రచారం’




**డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే చంద్రబాబు ఆమెను తెరపైకి తీసుకొచ్చారని**

**‘షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల నియంత్రణ లో ఉన్నాయి**

**ఆ ఆస్తులు ఇవ్వలేదంటూ వైఎస్ షర్మిల దుష్ప్రచారం చేస్తున్నారు**

**జగన్ - షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్‌గా ఉంది**

**స్వర్ణసాగరం అనంతపురం**

ఆస్తుల పంపకాల విషయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై షర్మిల చేస్తున్న ఆరోపణలను మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్ రెడ్డి ఖండించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే చంద్రబాబు ఆమెను తెరపైకి తీసుకొచ్చారని అన్నారాయన. హత్యకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని ఈ నెల 8వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించనున్నారు. ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం భేటీ నిర్వహించారు. అనంతరం సతీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ‘షర్మిల చెబుతున్న - మిగతా3లో

# తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందా

- మావోయిస్టులకు అమిత్ షా సవాల్
- వచ్చే నవరాత్రి నాటికి ఎర్ర బీభత్సం అంతం కావాలన్నారు.
- ప్రపంచానికి చాటి చెప్పే పాండుం ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది
- మోదీ నుంచి తానొక సందేశం తెచ్చా.. వచ్చే ఏడాది దేశంలోని ప్రతీ గిరిజన జిల్లా నుంచి కళాకారులను ఒకే పేరుతో బస్తర్ పాండుం ఉత్సవాలకు తీసుకొస్తాం”



# బెంగాల్‌లో రామనవమి ఊరేగింపునకు కోర్టు గ్రీన్‌సిగ్నల్



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌లో శ్రీరామ నవమి ఊరేగింపులకు అవాంతరం తొలిగిపోయింది. రామనవమి ఊరేగింపులు నిర్వహించుకునేందుకు హిందూ సంస్థలకు కోల్‌కతా హైకోర్టు అనుమతి ఇచ్చింది. గత ఏడాది శ్రీరామనవమి వేడుకల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడంతో ఈ ఏడాది ఊరేగింపులకు అనుమతి ఇవ్వరాదని బెంగాల్ పోలీసులు నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని హైకోర్టు తోసిపుచ్చింది. కొన్ని షరతులతో హౌరాలో రామనవమి ఊరేగింపులు నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి ఆయుధాలు కానీ, కర్రలు కానీ కలిగి ఉండరాదని, వారి సంఖ్య 500కు పరిమితం చేయాలని, డీజేలు అనుమతించరాదని, ఊరేగింపు వెళ్లే రూట్‌ను కచ్చితంగా పాటించాలని, ఊరేగింపులో పాల్గొనే వారు ఐడీ కార్డు ప్రతిని పోలీసులకు అందచేయాలని కోర్టు షరతులు విధించింది. రామనవమి ఊరేగింపునకు అనుమతించాలని హౌరా జిల్లా పోలీసులను హిందూ సంస్థలు కోరాయి. అయితే 2023, 2024లో రామనవమి ఊరేగింపు సందర్భంగా హింసాత్మక ఘటనలు, రాళ్లు రువ్వడు ఘటనలు చోటుచేసుకున్నందున అనుమతి ఇవ్వలేమని పోలీసులు నిరాకరించారు. ఈ నిర్ణయాన్ని అంజని పుత్ర సేన, విశ్వహిందూ పరిషత్ వంటి హిందూ సంస్థలు హైకోర్టులో సవాలు చేశాయి. అయితే కోర్టు నిర్ణయం హిందూ సంస్థలకు అనుకూలంగా వచ్చింది.

# ఇంటి రూఫ్‌పై రెండు కుటుంబాలు ఘర్షణ.. తర్వాత ఏం జరిగిందంటే?



**ముంబై:** రెండు కుటుంబాలకు చెందిన వారు ఇంటి రూఫ్‌పై ఘర్షణ పడ్డారు. ఉన్నట్టుండి ఆ రూఫ్ కూలిపోయింది. దీంతో సుమారు పది మంది కూలిన రూఫ్‌తో పాటు కిందపడ్డారు. అయితే ఎవరూ పెద్దగా గాయపడలేదు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భివాండిలోని దేనేనగర్‌లో రెండు కుటుంబాల మధ్య వాగ్వాదం జరిగింది. ఫోన్ కాల్‌లో మాటల దూషణపై మొయినుద్దీన్ నస్రుద్దీన్ షేక్, నస్రుద్దీన్ ఇమాముద్దీన్ షేక్ కుటుంబాల మధ్య గొడవ జరిగింది. వాగ్వాదం ముదరడంతో వారి మధ్య ఘర్షణకు దారి తీసింది. కాగా, ఇరు కుటుంబాలకు చెందిన సుమారు పది మంది తోసుకుని కొట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ ఘర్షణలో ఆ రూఫ్ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో వారంతా కింద ఉన్న గదిలో పడిపోయారు. అయితే అదృష్టవశాత్తూ ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదు. ఆ ఇల్లు మాత్రం ధ్వంసమైంది. దీంతో ఇంటి యజమానికి నష్ట పరిహారం చెల్లించేందుకు ఆ రెండు కుటుంబాలు అంగీకరించాయి. ఆ తర్వాత ఘర్షణపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. మరోవైపు కోట్లాట సందర్భంగా వారున్న రూఫ్ కూలిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఓల్డ్ ఏజ్ హోమ్‌కు పంపుతావా.. లేదా.. ? భర్తపై భార్య దాడి



**గ్వాలియర్:** ఇది భార్య భర్తల మధ్య చోటు చేసుకున్న రగడ. అత్తను ఓల్డ్ ఏజ్ హోమ్ లో జాయిన్ చేయమని డిమాండ్ చేస్తోంది కోడలు. అందుకు కొడుకు ఒప్పుకోవడం లేదు. అమ్మను ఓల్డ్ ఏజ్ హోమ్ లో జాయిన్ చేయడమేంటని పట్టుపట్టుకుని కూర్చున్నాడు. ఇక్కడ ఎవరు చెప్పినా వినే ప్రసక్తే లేదని భార్యకు తేల్చిచెప్పాడు. ఇది గత కొన్ని నెలలుగా వీరిద్దరి మధ్య చోటు చేసుకున్న సంఘర్షణ. ఇది కాస్తా వివాదానికి దారి తీసింది. తన మాట విననందుకు కుటుంబ సభ్యుల్ని పిలిపించింది భార్య. ఈ విషయంలో భర్తతో అమీతుమీ తేల్చుకోవడాని సిద్ధమైంది. ఈ క్రమంలోనే కుటుంబ సభ్యులతో ఆమె భర్త గొడవపడ్డాడు.. అయితే భర్తపై భార్య తరపు బంధువులు దాడికి దిగారు. తన కొడుకును ఒక్కడిని చేసి దాడి చేస్తున్నారని తల్లి పరుగెత్తుకొచ్చింది. కొడుకును రక్షించాలని తాపత్రాయపడింది. మరి కోడలు ఊరుకుంటుందా.. అత్తను జుట్టు పట్టుకుని కిందకు పడేసింది. పడిపోయిన అత్తపై మళ్లీ మళ్లీ దాడి చేసింది సదరు కోడలు. వివరాల్లోకి వెళితే.. గ్వాలియర్ కు చెందిన విశాల్ బత్రా, నీలిక భార్యా భర్తలు. వీరితో కలిసి విశాల్ తల్లి ఉంటోంది. 70 ఏళ్లు పైబడ్డ వయుసులో కొడుకును ఆశ్రయించింది. తన తల్లిని చూసుకోవాలనే బాధ్యతను గ్రహించిన విశాల్.. తల్లిని తన ఇంట్లోనే పెట్టుకున్నాడు. అయితే కోడలు ఊరుకోలేదు. ఎంతకాలం ఈ ముసలామెను ఇంట్లో ఉంచుతావంటూ భర్తతో పదే పదే గొడవ పడేది. ఇలా ఏడాదికి పైగానే గడిచింది. ఎంతకాలమైనా తన వద్దే తల్లి ఉంటుందని భర్త తెగేసి చెప్పాడు. దాంతో ఆగ్రహించిన భార్య.. తన బంధువుల్ని గొడవకు పురామాయించింది. ఎలాగైనా సరే అత్తను ఇంట్లో నుంచి పంపించాలని భీష్మించుకుని కూర్చొంది. విశాల్ ఇంటికి వచ్చిన 'పెద్దలు'( భార్య తరప/ బంధువులు) అతనిపై దాడికి పూనుకున్నారు. ఇద్దరు వ్యక్తులు కలిసి విశాల్ పై దాడికి దిగారు. దీన్ని చూసిన విశాల్ తల్లి దాన్ని ఆపడానికి యత్నించింది. ఇక్కడ కోడలు అమాంతం అత్త మీదకు దూకి ఆ పెద్దామెను జుట్టు పట్టుకుని ఈడ్చేసింది. ఈ క్రమంలోనే ఆమె కిందపడిపోయినా మళ్లీ మళ్లీ దాడి చేసింది. ఈ ఘటనను ఇండియన్ ప్రైవేట్ న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ తో సహా పలు జాతీయ చానళ్లు వెలుగులోకి తెచ్చాయి.

**నా భార్య వేధిస్తోంది.. చివరకు దాడి చేసింది..**

దీనిపై ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లిన విశాల్.. బయట మీడియాతో మాట్లాడారు. ' నేను నా ఇంటిలో దాడికి గురయ్యాను. సుమారు 10 నుంచి 15 మంది వరకూ నా ఇంటికి వచ్చి నన్ను, మా అమ్మపై దాడి చేశారు. నా తల్లిని బయటకు పంపేయమని నా భార్య వేధిస్తోంది. దీన్ని నేను కాదనడంతో నాపై దాడికి చేయించింది. నీలిక సోదరుడు, తండ్రి కలిసి మమ్మల్ని దారుణంగా కొట్టారు. ఈ విషయంలో భార్య నీలిక నన్ను రోజూ తీవ్రంగా తిడుతూ ఉంటోంది. ఈ విషయంలో న్యాయం చేయాలని కోరుతూ ఎస్పీ ఆఫీస్ కు వచ్చాను' అని విశాల్ తెలిపాడు.

# కూలిన నాలుగు షాపులు.. శిథిలాల కింద చిక్కుకున్న కొందరు



**లక్నో:** నాలుగు షాపులు కూలిపోయాయి. ఈ సంఘటనలో పలువురు వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకున్నారు. పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐదుగురిని రక్షించారు. శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఈ సంఘటన జరిగింది. సికంద్రా ప్రాంతంలో హౌసింగ్ డెవలప్‌మెంట్ (ఆవాస్ వికాస్) డిపార్ట్‌మెంట్ నిర్మించిన షాపులను పునరుద్ధరిస్తున్నారు. అయితే శనివారం ఈ పనులు చేస్తుండగా నాలుగు షాపులు కూలిపోయాయి. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏడుగురు వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుసుకున్నారు. జేసీబీలతో సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల నుంచి ఐదుగురిని కాపాడారు. మరో ఇద్దరు వ్యక్తులను కూడా శిథిలాల నుంచి బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ముందు జాగ్రత్త కోసం అంబులెన్స్‌లను అక్కడకు రప్పించారు.

## తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందా


**ఛత్తీస్‌గఢ్:** దంతేవాడ జిల్లాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటించారు. దంతేశ్వరి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పాండుం ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందానని.. వచ్చే నవరాత్రి నాటికి ఎర్ర బీభత్సం అంతం కావాలన్నారు. బస్తర్ గొప్ప గిరిజన సంస్కృతిని దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పే పాండుం ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అమిత్ షా అన్నారు. ఇదే వేదికపై నుంచి మావోయిస్టులకు ఆయన గట్టి సవాలు విసిరారు. బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోయిస్టులు ఆపలేరన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు అమిత్‌షా పిలుపునిచ్చారు. మోదీ నుంచి తానొక సందేశం తెచ్చా.. వచ్చే ఏడాది దేశంలోని ప్రతీ గిరిజన జిల్లా నుంచి కళాకారులను ఒకే పేరుతో బస్తర్ పాండుం ఉత్సవాలకు తీసుకొస్తాం" అని అమిత్ షా ప్రకటించారు. బస్తర్ పాండుంకు అంతర్జాతీయ హోదా ఇవ్వడానికి బీజేపీ ప్రభుత్వం ప్రపంచం నలుమూలల నుంచి రాయబారులను బస్తర్‌కు తీసుకువస్తుందంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## ఆ టీచర్ల కుటుంబాల్లో అంతా కన్నీటి వరదే



ఇది ఏ ఒక్కరి పరిస్థితో కాదు.. సుమారు 25 వేల మందికిపైగా ఉద్యోగస్తుల పరిస్థితి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే టాపిక్. 2016 టీచర్ల నియమాకాల రద్దు టాపిక్.. ప్రస్తుతం హాట్ టాపిక్ అయ్యింది. ఎంతో హాయిగా తమ జీవితాల్లోకి వెలుగొచ్చిందని అనుకుంటుండగానే వారి జీవితాల్లో చీకటి అలుముకుంది. టీచర్లగా ఉద్యోగాలు చేస్తూ సంఘంలో ఎంతో గౌరవంగా బతుకుతున్న వారి జీవితాలను కారు మబ్బు అలుముకుంది. తమ నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో టీచర్ల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. దేశ అత్యున్నత ధర్మాసనం తీర్పు ఇలా ఉంటే ఇక ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆ టీచర్ల కుటుంబాల్లో కన్నీటి వరదలే తారసపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న 25 వేల మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేస్తూ రెండు రోజుల క్రితం తీర్పు ఇవ్వడంపై ఆ టీచర్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ నియమాకాలు కలిపి 25 వేల 753 పోస్టులను చెల్లవంటూ సుప్రీంకోర్టు నుంచి తీర్పు వచ్చిన నేపథ్యంలో వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక తమ జీవితాలు ఇంతేనా.. అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. ఎందుకిలా జరిగింది.. మాకే ఎందుకు ఇలా జరిగింది అంటూ మౌనంగా రోదిస్తున్నారు. 2016లో టీచర్ గా నియమించబడ్డ రజత్ హల్దార్ మాట్లాడుతూ.. ' మాకు మాటలు రావడం లేదు. మేము అర్హత సాధించిన టీచర్లం. మాకు ఎటువంటి ఆరోపణలు లేవు. సుమారు 19 వేల మంది టీచింగ్ స్టాఫ్ పై ఎటువంటి అభ్యంతరాలు లేవు. కానీ మమ్మల్ని వారు అనర్హులు అంటూ సుప్రీంకోర్టు ప్రకటించడంతో మాకు ఏమీ చెప్పుకోవాలో.. ఎవరి చెప్పుకోవాలో తెలయని స్థితిలో ఉన్నాం. సుప్రీంకోర్టు తీర్పుతో మాకు అన్యాయం జరిగింది. ఇది న్యాయబద్ధమైన తీర్పు కాదు. ఏ దర్యాప్తు సంస్థలు కూడా మా నియామకం చట్టబద్ధతలో జరగలేదని చెప్పలేదు. మేము ఎటువంటి తప్పు చేయలేదు' అంటూ గద్గద స్వరంతో చెప్పుకొచ్చాడు. కాగా, వెస్ట్ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న 25 వేల మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు 2024లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. నియామకాల్లో భారీ అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్(డబ్ల్యూబీఎస్ఎస్‌సీ)కు అత్యున్నత న్యాయస్థానం తలంటింది. మొత్తం 25,753 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాల్లో అవకతవకలను, లోపాలను ఉద్దేశపూర్వకంగానే కప్పిపుచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..మొత్తం నియామకాలు చెల్లవని తీర్పు వెలువరించింది. మళ్లీ నియామకాలు చేపట్టాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం గురువారం ఆదేశించింది. మరికొద్ది నెలల్లో అసెంబ్లీకి ఎన్నికలు జరగనుండగా చోటుచేసుకున్న ఈ పరిణామం మమతా సర్కారు గట్టి ఎదురుదెబ్బగా విశ్లేషకులు చెబుతున్నారు.

## మద్యం మత్తు కాదు.. ఎఫ్‌ఎస్‌ఎల్ రిపోర్టులో షాకింగ్ విషయాలు



**గాంధీనగర్:** వడోదరా కారు ప్రమాదం కేసులో విస్తుపోయే విషయం ఒకటి వెలుగు చూసింది. ఈ కేసులో నిందితుడు రక్షిత్ చౌరాసియా తానేం మద్యం సేవించి బండి నడపలేదంటూ మొదటి నుంచి వాదిస్తున్నాడు. అయితే.. తాజాగా తేలింది ఏంటంటే అతను, అతని స్నేహితులు గంజాయి తీసుకుని కారు నడిపారని!. మార్చి 13వ తేదీన హోలీనాడు వడోదరా కరేలీబాగ్‌లోని అమ్రపాలి చౌరస్తాలో ఘోరం చోటు చేసుకుంది. 23 ఏళ్ల న్యాయ విద్యార్థి రక్షిత్ చౌరాసియా తన ఇద్దరు స్నేహితులతో కలిసి కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ పలు వాహనాలకు మీదకు దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మరణించగా.. మరో ఏడుగురుకి గాయాలయ్యాయి. ఈ ఘటన అక్కడ ఉన్న కెమెరాల్లో రికార్డయ్యింది. అంతేకాదు.. ఘటన తర్వాత కూడా చౌరాసియా ఏదో మత్తులో జోగుతూ "ఇంకో రౌండ్.. ఇంకో రౌండ్.. ఓం నమఃశివాయ" అంటూ మాట్లాడిన మాటలు కూడా వైరల్ అయ్యాయి. దీంతో అతను మద్యం సేవించి బండి నడిపి ఉంటాడని అంతా భావించారు. అయితే ఆ వాదనను అతను, ఆ టైంలో అతనితో పాటు మరో ఇద్దరు స్నేహితులు తోసిపుచ్చుతూ వచ్చారు. ఘటన జరిగిన మరుసటిరోజే పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అతనిది ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌గా పోలీసులు ప్రకటించారు. అయితే కారు గుంతలో పడిపోయి ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకున్నాయని.. అందువల్లే తనకేం కనబడక ఆ ప్రమాదం జరిగిందని రక్షిత్ వాదించాడు. కావాలంటే బాధిత కుటుంబాన్ని తాను పరామర్శించి.. పరిహారం అందజేస్తానంటూ ప్రకటించాడు. ఈ క్రమంలో.. వాళ్ల నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించిన ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ 20 రోజుల తర్వాత ప్రాథమిక నివేదిక వెల్లడించింది. అందులో రక్షిత్ గంజాయి సేవించి ఉన్నారని తేలింది. దీంతో ఎడీపీఎస్ యాక్ట్ 1985 ప్రకారం పోలీసులు రక్షిత్‌తోపాటు అతని స్నేహితులపైనా కేసు నమోదు చేశారు. అలాగే.. రక్షిత్‌పై మోటార్ వెహికిల్స్ యాక్ట్‌లోని సెక్షన్ 185 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఇప్పటికే రక్షిత్ వడోదరా సెంట్రల్ జైల్‌లో ఉన్నాడు. అతని స్నేహితుడిని తాజాగా అరెస్ట్ చేయగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాని, అతని కోసం గాలింపు చేపట్టామని పోలీసులు వెల్లడించారు.

# 80 వేల సంఘాలకు రూ.8 వేల ఋణాలు

-మొదటిపేజీ తరువాయి

"నివాసం యాప్", సంఘాలలోని లోను సాధుపాయం కొరకు లోన్ ఛార్జ్ క్రియేషన్ మెకానిజం యాప్‌లను ప్రారంభించారు. ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సమక్షంలో అసంఘటిత రంగాల కార్మికుల కోసం ఏర్పాటు చేయబడిన ఈ %-% శ్రమ్ పథకంతో అనుసంధానం చేస్తూ వారికి ఆర్థిక భద్రత కల్పించేందుకు గాను మెప్మా , కార్మిక శాఖ మధ్య అవగాహన ఒప్పందం చేసుకున్నారు. మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యాక్షన్ ప్లాన్ ప్రారంభించడం జరిగింది. మెప్మా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ చేపట్టనున్న విన్నూత కార్యక్రమాలు ఈ%-%కామర్స్ ప్రమోషన్ పాలసీ, ఉక్క వర్టికల్, డిజిటల్ ఇనిషియేటివ్స్, పరిపాలనా సంస్కరణలు %-% ఆర్థిక విషయాలు, ఇఆ%-%ఐఆ వర్టికల్, ప్రత్యేక ప్రాజెక్టులు %-% సామాజిక మౌలిక సదుపాయాలు పై ప్రెజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది.

**ఈ ఏడాది కార్యాచరణ ఇలా..**

%-%రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో 30,000 మంది మహిళా పారిశ్రామిక వేత్తలుగా అభివద్ధి చేయాలి. అందులో అంతకుముందు నుంచే వ్యాపారం చేస్తున్న 10 వేల మంది మహిళలకు మరింత శిక్షణ ఇప్పించి అత్తుత్తమ వ్యాపారవేత్తలుగా మరియు 20 వేల మంది మహిళలను కొత్త వ్యాపార వేత్తలుగా అభివద్ధి చేయాలి.

%-% కనీసం 80,000 సంఘాలకు సుమారు రూ.8,000 కోట్ల ఋణాలను బ్యాంకు లింకేజి ద్వారా పట్టణ పేద కుటుంబాలకు అందించాలి.

%-% స్వయం ఉపాధి పథకం (గ్రూప్) కార్యక్రమం ద్వారా 100 మందికి రూ.5 కోట్లు, స్వయం ఉపాధి పథకం(ఇండివిద్యువల్) కార్యక్రమం ద్వారా 8000 మందికి




రూ.80 కోట్లు మరియు స్త్రీ నిధి పథకం ద్వారా రూ.103 కోట్లు అందించాలి.

%-% కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్దినందించాలి.

%-% పి ఏం స్వానిధి ద్వారా 1 లక్ష మందికి లోన్ ఇవ్వబడుతుంది.

%-% స్వయం సహాయ సంఘ మహిళల 20000 ఉత్పత్తులను ఛ%-%కామర్స్ లో అన్బోర్డ్ చేసి ఈ సంవత్సరమునకు రూ.10.00 కోట్ల విలువ గల విక్రయాలు జరపాలని నిర్దేశించడమైనది. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు, మిషన్ డైరెక్టర్ మెప్మా ఎన్. తేజ్ భరత్, జాయింట్ డైరెక్టర్ ఐ మాధవి తదితరులు పాల్గొన్నారు.


# జన్మభూమిలా పీ4

-మొదటిపేజీ తరువాయి

కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడించారు. తమ సమస్యలను ఏకరువు పెట్టి, సాయం చేయాలని కోరారు. అనంతరం చంద్రబాబు మార్గదర్శులతో మాట్లాడించారు. క్రక్స్ బయోటెక్ అధినేత రవిచంద్ర మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం గర్వంగా ఉందన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న తాను తృప్తిగా ఉన్నానని, బంగారు కుటుంబాలకు సాయం చేస్తే మరింత తృప్తి చెందుతానన్నారు. గ్రీన్‌వే గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత తోటకూర శ్రీనివాసరావు, అంబా కోచ్ బిల్డర్ అధినేత రామకృష్ణ, కేసీపీ, సెంథినీ ప్రతినిధులు సీఎం చంద్రబాబు ఆలోచనలను కొనియాడారు. బంగారు కుటుంబాలకు సాయం అందిస్తామని ప్రకటించారు. కంపెనీల ప్రతినిధులు కొందరికి సాయం అందించేందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందించారు. సమాజం మనకు ఎంత ఇచ్చిందో మనం కూడా సమాజానికి అంత అందించాలని, మొక్కుబడిగా ఎవరూ సాయం చేయాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం మార్గదర్శులను సీఎం సత్కరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని పెద్దఎత్తున పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని కోరారు.

**దళితుల సంక్షేమం కోసం..**

తన ఆలోచనలు ఎప్పుడూ 30 ఏళ్ల ముందు చూపుతో ఉంటాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. దళితుల్లో 30 ఏళ్ల క్రితం చాలా సమస్యలు ఉండేవన్నారు. దళితుల్లో వర్గీకరణ అవసరమని ఆనాడే గుర్తించామన్నారు. ఎస్సీలను ఏ, బీ, సీ, డీగా వర్గీకరించాలని ఆలోచించానని చెప్పారు. తాను తీసుకున్న నిర్ణయం సరైనదేనని సుప్రీంకోర్టులోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పును ఇచ్చిందన్నారు. తిరిగి తానే సీఎంగా ఉన్నప్పుడు ఆ నిర్ణయాన్ని అమలు చేస్తున్నానని చెప్పారు. దళిత యువకుల కోసం స్టడీ సెంటర్లు, పోటీ పరీక్షలకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. 16.44 లక్షల దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్తును అందజేస్తున్నామన్నారు. 20 లక్షల దళిత కుటుంబాలకు రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద 11.38 లక్షల మంది దళితులకు పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. దళితులకు రూ.862 కోట్ల రుణాలు ఇప్పించామన్నారు.



**మే నుంచి తల్లికి వందనం**

మే నెల నుంచి 'తల్లికివందనం' కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామన్నారు. రైతులకు అన్నదాత కింద రూ.14 వేలను మూడు విడతలుగా ఇస్తామన్నారు. మత్స్యకారులకు రూ.20 వేలు చొప్పున జీవనోపాధికి ఇస్తామని తెలిపారు. వైసీపీ పాలకులు రూ.10లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయారన్నారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించాలని, సంక్షేమ కార్యక్రమాలకు నిధులను కేటాయించాలని, దీనితోపాటు అమరావతి, పోలవరం నిర్మించాలని చెప్పారు.

# జగన్‌ను చుట్టేస్తున్న కేసులు

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది. మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళ్లుదాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్ రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం చర్చనీయాంశమైంది. అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.



**షర్మిల తీవ్ర విమర్శలు**

వైఎస్ జగన్ పై సోదరి షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల అవగాహన ఒప్పందంపై స్వయంగా సంతకం చేసిన జగన్ ఇప్పటి వరకూ ఆస్తి ఇవ్వలేదని అన్నారు. తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని, ఇన్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి జగన్ తల్లిని కూడా మోసం చేశారని మండిపడ్డారు. స్వయంగా తల్లిని మోసం చేసిన కొడుకుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్న షర్మిల తల్లిపై కేసు వేసిన కుమారుడిగా, మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మామగా ఆయన హిస్టరీలో మిగిలిపోతారని అన్నారు. జగన్ కు ఎంత మేరకు విశ్వసనీయత ఉందో తెలుసుకోవాలని వైసీపీ నేతలకు షర్మిల కోరారు. జగన్ నమ్మదగిన నేత కాదని షర్మిల పేర్కొన్నారు.

## ఆస్తులపై అందుకే షర్మిల దుష్ప్రచారం'

-మొదటిపేజీ తరువాయి

ఆస్తులు దర్యాప్తు సంస్థల నియంత్రణ లో ఉన్నాయి. ఆ ఆస్తులు ఇవ్వలేదంటూ వైఎస్ షర్మిల దుష్ప్రచారం చేస్తున్నారు. జగన్ – షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్‌గా ఉంది. ఈనాడు ద్వారా కావాలనే జగన్‌పై దుష్ప్రచారం చేస్తున్నారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకూ తగ్గుతోంది. ప్రజలను డైవర్ట్ చేసేందుకే ఆమెను తెరపైకి తీసుకొచ్చారు. చంద్రబాబుకు మేలు చేసేందుకే షర్మిల అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు అని సతీష్ రెడ్డి అన్నారు.

**టీడీపీ నేతల డైరెక్షన్‌లోనే పోలీసులు**

టీడీపీ నేతల డైరెక్షన్ లోనే పోలీసులు పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఎస్పీ ఆదేశాల కన్నా టీడీపీ ఎమ్మెల్యే మాటకే సీఐలు, ఎస్సైలు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. పోలీస్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వర్యం చేసిందని ఆయన ధ్వజమెత్తారు.

**లింగమయ్య హత్యను ఖండిస్తున్నాం**

వైఎస్సార్ సీపీ నేత కురబ లింగమయ్య దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు మాజీ మంత్రి శంకర్ నారాయణ. కురబ లింగమయ్య హత్యకు టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత తగిన మూల్యం చెల్లించోకతప్పదన్నారు. టీడీపీ హింసా రాజకీయాలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు చేస్తామన్నారు శంకర్ నారాయణ.

పక్క డాక్యుమెంట్స్ ఉన్నాయి చూపించాలా.. షర్మిల ఆరోపణలపై సతీష్ రెడ్డి కౌంటర్..

పరిటాల సునీతవి హింసా రాజకీయాలు

రాప్తాడు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత హింసా రాజకీయాలు తీవ్రమవుతున్నాయన్నారు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి. ఎంపీపీ ఎన్నికల్లో బలం లేదంటూనే హింసకు పాల్పడ్డారని విమర్శించారు తోపుదుర్తి. ఈనెల 8వ తేదీన వైఎస్ జగన్ పాపిరెడ్డిపల్లిలో పర్యటిస్తారన్నారని, జగన్ పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. హత్యకు గురైన వైఎస్సార్ సీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శిస్తారని ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో పోలీసుల నిర్లక్ష్యం వల్లే లింగమయ్య హత్య జరిగిందని,. టీడీపీ ఎ?మ్మెల్యే పరిటాల సునీత రాజకీయ హత్యలను ప్రేరిపిస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాల ఆగడాలపై నిరంతర పోరాటం చేస్తామన్నారు తోపుదుర్తి

## వైసీపీకి కొత్త కష్టాలు

-మొదటిపేజీ తరువాయి

పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితోఎటువంటి శత్రుత్వం పెంచుకోలేదు. 2014లో టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. అయితే ఏపీలో మాత్రమే టిడిపిని వ్యతిరేకించింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని పల్లెత్తు మాట అనలేదు. పైగా స్నేహాన్ని కొనసాగించింది. నాడు ప్రత్యక్షంగా తెలుగుదేశం పార్టీతో పొత్తు కొనసాగించింది బిజెపి. కానీ తెర వెనుక అదే స్నేహం వైసిపి తో సైతం కొనసాగించిందన్న విమర్శ ఉంది. అప్పట్లో అందుకే చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇలా టిడిపి బయటకు వెళ్లిందో లేదో బిజెపితో బాహటంగానే స్నేహం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆ పార్టీ బిజెపికి మిత్రపక్షంగానే కొనసాగింది. అయితే ఎక్కడ అధికారికంగా జరగలేదు. దానికి కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముస్లిం మైనారిటీల మద్దతు ఉంది. బిజెపితో బహిరంగంగా వ్యవహరిస్తే ముస్లిం మైనారిటీలు దూరం కావడం ఖాయం. దానికి భయపడే మొన్నటి ఎన్నికల్లో బిజెపి పొత్తు ప్రతిపాదనను కూడా జగన్మోహన్ రెడ్డి తిరస్కరించారు. అటు బిజెపి సైతం చివరి వరకు వేచి చూసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోకపోవడంతోనే తెలుగుదేశంతో జతకట్టేందుకు సిద్ధపడింది. అయితే గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాల స్వేచ్ఛ ఇచ్చింది బిజెపి. కానీ అటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈరోజు బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయడం మాత్రం ఆలోచించాల్సిన విషయమే.ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తరువాత లోక్సభ స్పీకర్ ఎన్నిక విషయంలో బిజెపి అడగకముందే మద్దతు ప్రకటించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. చాలా రకాల బిల్లుల ఆమోదానికి మద్దతు ఇచ్చింది కూడా. మొన్నటికి మొన్న డి లిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని స్టాలిన్ నేతృత్వంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశానికి హాజరైతే బిజెపికి వ్యతిరేక ముద్ర పడుతుందని భావించిన జగన్మోహన్ రెడ్డి అటువైపు చూడలేదు. మద్యేమార్గంగా కేంద్రానికి లేఖ రాసి ఊరుకున్నారు. కానీ అటువంటి జగన్మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలకు విప్ జారీచేసి మరి వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించడం అంటే చిన్న విషయం కాదు. దీనిపై బిజెపి అగ్రనేతలు ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. ఇకనుంచి జగన్మోహన్ రెడ్డి విషయంలో ఉదాసీనంగా వ్యవహరించకూడదని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

# సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

**విశాఖపట్టణం :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ –ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి.ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు.ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# పోలీస్ శాఖకు ఎమ్మెల్యే ఏలూరి ప్రశంసలు

## చోరీ కేసు 24 గంటలు చేదించారని కితాబు

## ఇంకొల్లు పోలీసుల పనితీరు అమోఘం

## సిఐ రమణయ్య ఎస్సై సురేష్ లకు ప్రత్యేక అభినందనలు

పర్చూరు స్వర్ణ సాగరం, ఏప్రిల్ 5:





బాపట్ల జిల్లా పోలీస్ శాఖకు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అభినందనలు తెలిపారు. ఇంకొల్లు పట్టణానికి చెందిన జాగర్లమూడి శివ ప్రసాద్ తండ్రి హరిబాబు, ఇంట్లో జరిగిన చోరీ కేసును 24 గంటలలోనే చేదించి అద్భుత పని తీరు కనబరిచారని, పోలీసులు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ఏలూరి కొనియాడారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏప్రిల్ 3వ తేది అర్ధరాత్రి సమయంలో75 లక్షల చోరీ జరిగిందన్నారు. దీనిలో రూ. 55,50,000 నగదు రూ.20,00,000 విలువ గల 24 సవర్లు బంగారు ఆభరణాల చోరీ కేసును జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో 24 గంటలలోనే ఇంకొల్లు పోలీసులు ఛేదించి అంతర్ రాష్ట్ర ముద్దాయిని అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీన చేసుకున్నారని ఇది పోలీసుల పనితీరుకు నిదర్శనం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడం ప్రజల ఆస్తులను కాపాడడంలో పోలీసులు పనితీరు అద్భుతంగా ఉందని కితాబు ఇచ్చారు.

అభినందనలు...బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి కేసును సవాలుగా తీసుకొని నేరం జరిగిన 24 గంటలలోనే అరెస్టు చేసి అతని వద్ద నుండి చోరీ సొత్తు రికవరీలో ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. చీరాల డిఎస్పీ మహమ్మద్ మోయిన్, ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.వి.రమణయ్య, ఇంకొల్లు సబ్ ఇన్స్పెక్టర్ జి.సురేష్, ఇంకొల్లు పోలీస్ స్టేషన్ జి.వీర్రాజు, కె.హరిచంద్ర నాయక్, జికెవి. సుబ్బారావు, ఏ.ముకేష్ వర్మ,కె.పనిత్ కుమార్ యెన్.శరత్ బాబు లను ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా అభినందించారు.

# బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 05



సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయ వేత్త మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సుబ్బా రెడ్డి అన్నారు.హెచ్ఎం పాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలసాని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త దళిత తొలి ఉప ప్రధాని దేశంలో హరిత విప్లవాన్ని తీసుకొచ్చిన దర్శనికుడు బాబు జగజీవన్ రామ్ అన్నారు.భారత దేశపు మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రి, రాజ్యాంగ రూపశిల్పులలో ఒకరు, వ్యవసాయ మరియు రైల్వే శాఖలకు సుదీర్ఘ కాలం పాటు విశేషమైన సేవలు అందించిన గొప్ప నాయకులు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల హృదయాలలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

# నామినీకి ఐదు లక్షల ప్రమాద బీమా అందజేత



స్వర్ణసాగరం తవణంపల్లె ఏప్రిల్-5

ప్రమాదవశాత్తు మృతిచెందిన బ్యాంక్ ఖాతాదారుడు వారు నామినీకి ప్రమాద బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కును మండలంలోని అరగొండ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ తరఫున ఇన్సూరెన్స్ కంపెనీ వారు శనివారం అందజేశారు. మండలంలోని ఈచ్ అనేది గ్రామానికి చెందిన కే కుమార్ అనే మహిళకు సప్తగిరి గ్రామీణ బ్యాంకులో ఖాతాదారుగా ఉంటూ ప్రమాదవశాత్తు గత ఏడాది క్రితం మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు ఆమెకు నామిని అయిన కుమార్తె కే లక్ష్మికి యూనివర్సల్ సొంపు కంపెనీ వారు బ్యాంకు వారి ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కును అందజేశారు. బ్యాంకు రీజినల్ మేనేజర్ జి విష్ణు చరణ్ మేనేజర్ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నామినీకి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాతాదారులు ఇలాంటి ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు ఇన్సూరెన్స్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పన్నులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## గ్రామాల్లో దశాలవారీగా అభివృద్ధి పనులు చేపడతాం.

## - కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ డీజే, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా కాశిరామ్ నాయక్.

స్వర్ణ సాగరం డోర్నకల్,ఏప్రిల్ 05



గ్రామాల్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడతామని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ డీజే, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా కాశిరాం నాయక్ అన్నారు. శనివారం డోర్నకల్ మండలం హూన్యతండ గ్రామ పరిధిలో బోడహాట్యతండాలో రామాలయం ఎదురుగా ఉన్న వీధిలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ దేవ్ సింగ్ నాయక్, జాటోత్ లాలూ నాయక్, భూక్యా శ్రీను నాయక్, బర్మావత్ రాము నాయక్, భూక్యా రమేష్ నాయక్, భూక్యా సుమన్, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 05

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో ఆదర్శ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం భారత మాజీ ఉప ప్రధాని దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి, వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బి జే ఆర్ కాలనీలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎస్సీ ,ఎస్ టీ, బీసీ , మైనార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టల వెంకటేశ్వర్లు, జడ్జ్ కొప్పుల శంకర్, అంబేద్కర్ సేవ సంఘం ఉపా అధ్యక్షులు ఏపూరి రమణయ్య, లాయర్ రమేష్ సంధ్యారాణి, బి ఆర్ వీరస్వామి, అనిల్, విలియం, స్వామి, మత్తన్న, రవి, లచ్చన్న, అశోక్,హేమ చంద్ర శేఖర్, మధు, గండి సీతారామ్, ప్రవీణ్, దోమల లక్ష్మణ్, రాజు, తదితరులు ఉన్నారు

# బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 05

సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయ వేత్త మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సుబ్బా రెడ్డి అన్నారు.హెచ్ఎం పాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలసాని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త దళిత తొలి ఉప ప్రధాని దేశంలో హరిత విప్లవాన్ని తీసుకొచ్చిన దర్శనికుడు బాబు జగజీవన్ రామ్ అన్నారు.భారత దేశపు మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రి, రాజ్యాంగ రూపశిల్పులలో ఒకరు, వ్యవసాయ మరియు రైల్వే శాఖలకు సుదీర్ఘ కాలం పాటు విశేషమైన సేవలు అందించిన గొప్ప నాయకులు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల హృదయాలలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

# కనిగిరి నియోజకవర్గం ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

## వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 05

శ్రీరాముని అనుగ్రహముతో కనిగిరి నియోజకవర్గం ప్రజలు వైసీపీ నాయకులు సుఖ సంతోషాలతో ఉండాలని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. అనంతరం ముందుగా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనకు ప్రతిరూపం రామరాజ్యం మని,యుగయుగాలకు ఆదర్శపురుషుడు శ్రీరాముడు.ఆయన అనుసరించిన జీవన విధానం ప్రపంచానికే మార్గదర్శకం లోకమంతా సుభిక్షంగా వుండాలనేదే శ్రీరాముడి ధర్మం అని అన్నారు..శ్రీ సీతారాముల అనుగ్రహంతో ప్రజలందరి జీవితాల్లో సర్వదోషాలు తొలగి, సర్వశుభాలు కలగాలని కోరుకుంటూ ముందుగా శుభాకాంక్షలు తెలియజేసి శ్రీరామనవమి వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను దర్భ గూడెంలో ఘనంగా నిర్వహించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి స్వర్ణ సాగరం

జీలుగుమిల్లి దర్భ గూడెం లో బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ అనే వ్యక్తి వ్యక్తి కాదు ఇతను పెద్ద శక్తి స్వాతంత్ర సమరయోధుడు ,సంఘసంస్కర్త రాజకీయవేత్త వెనుకబడినటువంటి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ప్రసిద్ధుడు ఇటువంటి వారిని ఈ రోజున గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం గ్రామీణ కార్మికుల కోసం ఉద్యమాలు చేసినటువంటి గొప్ప యోధులు ఇటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని మనం నడుచుకోవాలి వారి ఆచరణను మండలంలో గ్రామంలో ముందుకు తీసుకువెళ్లాలి అను కొనియాడారు ఈ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# గత నెల 21 న రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ వ్యక్తి మృతి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 5



బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం క్రాస్ వద్ద గత నెల 21 న తంబుగానిపల్లి పంచాయతీ కొత్త వెంకటాపురం గ్రామానికి చెందిన శివ తన ద్విచక్ర వాహనంలో తన కుమార్తె ఇంటికి తుంబపాళ్యం కు పోతుండగా మార్గం మధ్యలో తుంబకుప్పం క్రాస్ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కరెంటు స్థంబాన్ని డికొని తీవ్ర గాయాలు కాగా 108 వాహనం ద్వారా బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి కి తంలి ంచి పరిస్థితి విషమంగా ఉండడం తో ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి రూయసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడం తో బంగారుపాళ్యం సీఐ శ్రీనివాసులు ఆదేశాలు మేరకు ఏ ఎస్సై మల్లప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు..



కాంగ్రెస్ నాయకులు శంకర్, ఫరీద్, మున్నా..

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి, సందర్భంగా శనివారం డోర్నకల్ పట్టణంలో బి జే ఆర్ ,కాలనీలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డబోయిన శంకర్, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఫరిద్, మున్నా తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో యువత నడిచి ఆయన ఆశయాలను సాధించాలని కోరారు

# 30 రకాల (పి ఎం డి ఎస్) విత్తనాలు తో మనభూమి మన ఆరోగ్యం కాపాడుకుందాం

స్వర్ణ సాగరం కె వి బి పురం:




శ్రీ కాళహస్తి డివిజన్ కే వి బి పురం మండలం తిమ్మసముద్రం యూనిట్ తిమ్మసముద్రంలో గ్రామ సమైక్య వారి సహకారంతో పిఎండిఎస్ కిట్లను తయారుచేసి ఉపయోగాలను మాస్టర్ ట్రైనర్ ఎం వెంకటాచలం తెలపడం జరిగింది గ్రామంలో ఉన్న ప్రతి సంఘ సభ్యురాల భూమిలో పిఎండిఎస్ 30 రకాలు విత్తనాల ను చల్లించి మొక్కల వేరు వ్యవస్థ ద్వారా భూమికి పోషకాలను మరియు గాలిలోని కార్బన్ డయాక్సైడ్ ను భూమిలోకి పంపే ప్రక్రియ జరుగుతుందని తద్వారా హ్యూమస్ తయారవుతుందని తెలపడం అయినది గ్రామ సర్పంచ్ ఎర్రం దొరబాబు నాయుడు గారు రైతులతో అందరూ కలిసి ప్రకృతి వ్యవసాయం చేయాలని మాట్లాడడం రైతులకి కిట్లు పంపిణీ చేయడం జరిగింది యూనిట్ ఇంచార్జ్ కే గీత ఐ సి ఆర్ పి టి లోకేష్ వసంతరావు సంఘమిత్ర కె రమేష్ అమ్మ

## తహసీల్దార్ కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి



వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఏప్రిల్ 05

భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వరదయ్య పాలెం తహసీల్దార్ కార్యాలయం లో శనివారం ఘన నివాళి అర్పించారు.వరదయ్యపాలెం మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో లు మధుస్వామి, రవి రెడ్డి, వెంకటయ్య, రమణయ్య, మోహన్, సిబ్బంది, వీఆర్ఏ లు పాల్గొన్నారు

## మడకశిర మార్కెట్ యార్డ్ కమిటీ పూర్తిస్థాయి జాబితా విడుదల

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 05

మడకశిరలో ఉన్నటువంటి మార్కెట్ యార్డ్ కు మొన్న చైర్మన్ బిఎస్ గురుమూర్తిని నియమిస్తూ నవ్యాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం జరిగింది. అదేవిధంగా ఈరోజు పూర్తిస్థాయిలో చైర్మన్ గా గురుమూర్తిని వైస్ చైర్మన్ గా పట్టణ అధ్యక్షుడు మనోహర్ వారి భార్య శ్రీదేవిని మరియు 14 మంది అందులో మడకశిర మండలం బద్రి (ఎస్టీ), సునీతమ్మ (ఓసి), మడకశిర పట్టణం నుంచి ఎమ్ వి రమేష్ బాబు (ఓసి), ఫయాజ్ (మైనారిటీ) జనసేన పార్టీ కుసుమ (ఎస్సి), రోళ్ల భాగ్యమ్మ (బిసి), బీజేపీ మీనాక్షి (బిసి ), అగళి ఎమ్ అర్ శివరాములు (ఓసి ), టి శిల్ప (బిసి ), అమరాపురం రత్నశ్రీ (ఓసి), వీరుపాక్షప్ప (బిసి), గుడిబండ శ్రీనివాస్ (ఎస్సి ), జయన్న వారి గౌరమ్మ (బిసి) డైరెక్టర్లను ప్రకటించడం జరిగింది. అందులో బీజేపీకి–1, జనసేన పార్టీకి –1 డైరెక్టర్లను నియమించడం జరిగింది.మొత్తం మడకశిర ఎ ఎమ్ సి కు 15మందిని నియమించడం జరిగింది. మడకశిర నియోజకవర్గ ప్రజలు నవ్యాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి యువ నాయకుడు ఐటి శాఖ మాత్యులు లోకేష్ బాబుకి మరియు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబెర్ ఎమ్ ఎస్ రాజుకి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కామ్రేడ్ వీణ విజయరామరాజు వర్ధంతి



కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 05

ఎస్ టి యు వ్యవస్థాపకులు కీర్తి శేషులు కామ్రేడ్ వీణ విజయరామరాజు 25 వ వర్ధంతి సందర్భంగా, ఎస్టియు.కనిగిరి ప్రాంతీయ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మా వెంకటేశ్వర రెడ్డి,జి.ప్రసన్నాజనేయులు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దొడ్డ తిరుపతి రెడ్డి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి జె.సి. రమణా రెడ్డి, బోయల్ల వెంకటేశ్వర్లు,వై. మోహన్ రెడ్డి, వూట రామకృష్ణ,వేంపాటి వెంకటరెడ్డి, దేవిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,ఎం. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## గుడిబండ తుమ్మల మారమ్మ జాతర మహోత్సవం సందర్భంగా మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్పను ఆహ్వానించిన గుడిబండ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు



గుడిబండ స్వర్ణ సాగరం ఏప్రిల్ 5

గుడిబండలో 07–04–2025 తేదీ నుండి12–04–2025 తేదీ వరకు గ్రామదేవత తుమ్మల మారెమ్మ అమ్మవారి జాత్ర మహోత్సవం జరుగుతున్నది.ఈ సందర్భంగా పలారం గ్రామానికి వెళ్లి తన స్వగృహం నందు మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్పను జాత్ర మహోత్సవానికి ఆహ్వానం పలికిన గుడిబండ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ తప్పకుండా జాతర మహోత్సవ కార్యక్రమానికి హాజరవుతానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ తిప్పేస్వామి,డీస్ నాగరాజు, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ రామాంజి, నాగరాజు,మీసేవ హనుమంతరాయుడు, నటరాజు,కరుణాకర్, భోజరాజు, ఆంజనప్ప, సిన, శ్రీరామప్ప, ఈడిగ మంజునాథ్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ...

### బడుగు బలహీన వర్గాలు, దళితుల కోసం జీవితాంతం పోరాడిన మహా నాయకుడు బాబు జగజీవన్ రామ్..

### మడకశిర వైస్సార్సీపీ ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప

మడకశిర స్వర్ణసాగరం ఏప్రిల్ 05



బడుగు బలహీన వర్గాలు దళితుల కోసం జీవితాంతం పోరాడిన మహా నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని ఈరలక్కప్ప అన్నారు. మడకశిర వైసీపీ ఇన్చార్జి ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో శనివారం వైసీపీ శ్రేణులు మడకశిర పట్టణంలోని వైస్సార్ సర్కిల్ ఆవరణంలో బాబు జగజ్జీవన్ రావ్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త దళిత తొలి ఉప ప్రధాని దేశంలో హరిత విప్లవాన్ని తీసుకొచ్చిన దర్శనికుడు బాబు జగజీవన్ రామ్ అన్నారు.భారత దేశపు మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రి, రాజ్యాంగ రూపశిల్పులలో ఒకరు, వ్యవసాయ మరియు రైల్వే శాఖలకు సుదీర్ఘ కాలం పాటు విశేషమైన సేవలు అందించిన గొప్ప నాయకులు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల హృదయాలలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని వారు అన్నారు.ఇటువంటి గొప్ప నాయకుడిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వక్కాలిగా సంఘం అధ్యక్షుడు రంగే గౌడు,జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జమ్మనిపల్లి నరసింహ మూర్తి, మండల కన్వీనర్ రామిరెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ సర్పంచ్ తిపన్న ఎంపీటీసీ రామచంద్రప్ప ముస్లిం ఐక్యవేధిక నియోజకవర్గ అధ్యక్షుడు వసీమ్ బేగ్,మరియు నాయకులు కురుబ శేషాద్రి నాగభూషన్ రెడ్డి సికందర్ మడకశిర జబీ హరిప్రసాద్ టిడిపల్లి రంగనాథ్ ఛత్రం మంజు అశ్వర్థ్ మెలవాయి శివానంద మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి పండుగ సందర్బంగా రామాలయం లో ఘనంగా పూజలు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 5

బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ బ్రాహ్మణ వీధిలో గల రామాలయం నందు శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఘనంగా అభిషేకం పూజలు నిర్వహించబడునని బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ కామరాజు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలం లోగల భక్తులు పాల్గొని పసుపు కుంకాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందుకోవాలని కోరారు

## కానిపాక స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర సి ఐ డి డి.జి.పి. రవిశంకర్

కాణిపాకం ,ఏప్రిల్ 5 స్వర్ణ సాగరం



గణనాధుని సేవలో రాష్ట్ర సి.ఐ.డి,డి.జి.పి. రవి శంకర్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర సి.ఐ.డి డి.జి. పి రవిశంకర్ , ఐ.పి.ఎస్ స్వామివారిని దర్శిం చుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పా ట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, ఈ కార్యక్రమంలో చిత్తూరు వెస్ట్ సి,ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్సై ధరణిధర, తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని మహానేత జగజీవన్ రామ్ ..ఎమ్మెల్యే సోమిరెడ్డి



నెల్లూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 5

మచ్చలేని మహానేత బాపూ జగజీవన్ రామ్ అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన జయంతిని పురస్కరించుకొని వేదయపాలెం సెంటర్లో ఆయన విగ్రహానికి రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్సీ బీద రవిచంద్రటిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్యతో కలిసి మహానేతకు నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 సంవత్సరాల పాటు పార్లమెంటేరియన్ గా మంత్రిగా చేసిన కృషిని వివరించారు ఆయన కేవలం దళితులకే గాక దేశానికి ఒక రోల్ మాడల్ గా అభివర్ణించారుఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బుచ్చి వివేకానంద పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం..





### విద్య పేదరికానికి దూరం చేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిలుపు

కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 5 :

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఉద్బోధించారు. విద్య పేదరికాన్ని దూరం చేస్తుందని, ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. బుచ్చిరెడ్డిపాలెం లో 17 మందికి 10 జిపిఎ సాధించిన ఏకైక విద్యాసంస్థ వివేకానంద ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల అన్నారు. పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్లు నేతాజీ సుబ్బారెడ్డి, వివేకానంద కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డితో కలిసి ఎమ్మెల్సీ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, ఉపాధ్యాయుల యొక్క అంకితభావం పాఠశాలను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని కొనియాడారు. ముందుగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం అతిథులకు ఘనంగా సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వార్షికోత్సవం అత్యంత ఉత్సాహంగా, విజయవంతంగా జరిగింది.

## డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ...

### బడుగు బలహీన వర్గాలు, దళితుల కోసం జీవితాంతం పోరాడిన మహా నాయకుడు బాబు జగజీవన్ రామ్..

### వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకట రత్నం

కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 05

బడుగు బలహీన వర్గాలు దళితుల కోసం జీవితాంతం పోరాడిన మహా నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకట రత్నం అన్నారు.కనిగిరి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు శనివారం వైసీపీ శ్రేణులు కనిగిరి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్నటువంటి బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం మాట్లాడుతూ

స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త దళిత తొలి ఉప ప్రధాని దేశంలో హరిత విప్లవాన్ని తీసుకొచ్చిన దర్శనికుడు బాబు జగజీవన్ రామ్ అన్నారు .భారత దేశపు మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రి, రాజ్యాంగ రూపశిల్పులలో ఒకరు, వ్యవసాయ మరియు రైల్వే శాఖలకు సుదీర్ఘ కాలం పాటు విశేషమైన సేవలు అందించిన గొప్ప నాయకులు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల హృదయాలలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని వారు అన్నారు.ఇటువంటి గొప్ప నాయకుడిని ఆదర్శంగా తీసు కొని విద్యార్థులు జీవితంలో ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మరదలు కస్తూరి రెడ్డి దంతులూరి ప్రకాశం మాజీ ఏఎంసి చైర్మన్ చింతగుంటలో సాల్మన్



డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి డాక్టర్ నాయబ్ రసూల్ మున్సిపల్ వైస్ చైర్మన్ లు పులి శాంతి, మాణిక్యరావు, తమ్మనేని సుజాత ఎర్రబల్లి దేవరాజ్ నక్క రామకృష్ణ గూడూరు అబ్రహం లింకన్ దమ్ము వెంకటయ్య నాగమణి వైసీపీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చి పట్టణ అభివృద్ధి నా బాధ్యత

- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన ఖాజా నగర్ వాసులు.
- గుడిపల్లి కాలువకు ఇరువైపులా కాంక్రీట్ రివీట్మెంట్, సేఫ్టీ వాల్స్ నిర్మాణానికి కృషి చేస్తా.
- నా గెలుపులో బుచ్చిరెడ్డి పాళెం వాసులది కీలక పాత్ర.
- ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను పరిష్కరించండి కౌన్సిలర్లకు సూచన.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.





**కోవూరు, స్వర్ణసాగరం, ఏప్రిల్ 5 :**

తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చాక గత కొన్నేళ్లుగా ఆగిపోయిన అభివృద్ధి పనులు పునః ప్రారంభం అవుతున్నాయన్నారు కొవ్వూరి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని ఖాజానగర్ ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శాలువాలు, పుష్ప గుచ్చాలతో సత్కరించి అభిమానం చాటుకున్నారు. మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారాన్ని తలపించేలా వీధి వీధి కెళ్ళి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలకు సంబంధించి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 5, 6, 7 వార్డుల పరిధిలో రోడ్లు, డ్రైన్లు మరియు తాగునీటి సరఫరా తదితర సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పధకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి వున్న 02,10,11,12,13 వార్డులలో. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో ఎంపి లాడ్స్ ద్వారా 12 లక్షల 50 వేలు వెచ్చించి 5 బోర్ వెల్స్ వేసిన విషయాన్ని ప్రస్తావించారు. 5, 6 వ వార్డులలో ప్రజావసరాలను దృష్టిలో వుంచుకొని 7 లక్షలు ఎంపి లాడ్స్ ద్వారా గుడిపల్లి కాలువపై కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. గుడిపల్లి కాలువలో సిల్ట్ క్లియరెన్స్ తో పాటు ఇరు వైపులా కాంక్రీట్ రివీట్మెంట్ సేఫ్టీ వాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.

పెరిగిన జనాభా అవసరాలను దృష్టిలో వుంచుకొని బుచ్చిరెడ్డి పాళెం 6 వ వార్డులో కొత్తగా రేషన్ షాపు మంజూరుకు కృషి చేస్తానన్నారు. 7 వార్డులో ఉర్దూ స్కూల్ వెనుక వైపు కొత్త సిసి రోడ్డు వేసేందుకు ఎస్టిమేట్లు తయారు చేయవలసిందిగా అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఖాజానగర్ ప్రాంతంలో డ్రైనేజ్ కాలువల పక్కనే వాటర్ పైప్ లైన్ వున్న కారణంగా కలుషిత నీళ్లు తాగునీటి పైప్ లైన్స్ లో కలుస్తున్నాయని వీలైనంత తొందర్లో కొత్త వాటర్ పైప్ లైన్ వేసేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ యిచ్చారు. బెజవాడ గోపాల్ రెడ్డి నగర్, బ్రాహ్మణ వీధి, 6 వ వార్డులోని కోటేశ్వరరావు నగర్, సన్ షైన్ హాస్పిటల్ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కుంటున్న రోడ్లు, డ్రైన్ల సమస్యలకు శాశ్వత పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులుగా వున్న కౌన్సిలర్లు పారిశుధ్యం తదితర ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మన్లు యరటపల్లి శివ కుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు షేక్ రహమత్ బాష, తాళ్ల వైష్ణవి, అందే ప్రత్యూష, కత్తి నాగరాజు శ్రీదేవిలతో పాటు టిడిపి నాయకులు ఎంవి శేషయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరసిద్దుడి సేవలో ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్



## ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్, ఈవో పెంచల కిషోర్

**కాణిపాకం ఏప్రిల్ 5 స్వర్ణ సాగరం**

కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని ప్రముఖ సినీ గేయ రచయిత కనుకుంట్ల చంద్రబోస్ దర్శించుకున్నారు. శనివారం మధ్యాహ్నం కాణిపాకం వరసిద్ది వినాయక స్వామి వారి దర్శనార్థం కాణిపాకం ఆలయం వద్దకు చేరుకున్న సినీ గేయ రచయిత చంద్రబోస్ ని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , కాణిపాకం ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనంతరం ఆశీర్వాద మండపంలో చంద్రబోస్ కి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఎమ్మెల్యే, ఈవో, స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. దర్శనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన సినీగేయ రచయిత చంద్రబోస్ మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా స్వామి వారి దర్శనం భాగ్యం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి ఆలయ చరిత్రను శాసనసభ్యులు మరియు ఈవోలు, అర్చకులు వివరిస్తుంటే ఎంత గానో మైమరచి పోయినట్లు చెప్పారు. శాసనసభ్యులు, ఈవో కోరిక మేరకు కాణిపాకం ఆలయ విశిష్టతపై త్వరలో ఓ పాటను రచించి, కాణిపాకం ఆలయంలోనే ఆ పాటను విడుదల చేస్తామని చంద్రబోస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఈవో పెంచల కిషోర్, ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, విజయం విద్యా సంస్థల అధినేత తేజామూర్తి, చిత్తూరు పార్లమెంటు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, బంగారుపాళ్యం మండల క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి.ధరణీ నాయుడు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# డి ఎచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సామ్రాట్ అశోక చక్రవర్తి మరియు డాక్టర్ బాబు జడ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 5**

సామ్రాట్ అశోక చక్రవర్తి మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మడకశిర పట్టణంలోని డి ఎచ్ పి ఎస్ కార్యాలయంలో డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు ఆధ్వర్యంలో ఎం ఎస్ రఘునాథ్ అధ్యక్షతన ముందుగా సామ్రాట్ అశోక చక్రవర్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూల హారం వేసి జ్యోతులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌర్య సామ్రాజ్య గొప్ప చక్రవర్తి. బాల్యంలోనే ఆశోకుడు విద్యాభ్యాసం,యుద్ధ తంత్రం రాజ్యపాలనలో శిక్షణ పొందాడు.బిందుసారుడు అశోకుడిని అవంతి (ఉజ్జయినీ) గవర్నర్ నియమించాడనీ బిసిఈ 268 లో బిందుసారుడు మరణం తర్వాత,అన్నదమ్ముల మధ్య యుద్ధం జరిగింది.అశోకుడు విజయం సాధించి మౌర్య సామ్రాజ్యానికి చక్రవర్తిగా అవతరించాడన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ లోని చాంద్వా గ్రామంలో జన్మించి చిన్నతనంలోని అనేక అంటరానితనం కొలు వివక్షతను అనుభవించి చదువ ...కునే రోజుల్లోనే వాటిపై తిరుగుబాటు జెండా ఎగరవేసి భవిష్యత్ బాగుపడాలంటే విద్య ప్రధానమైందని గమనించి ఉన్నత చదువులు చదివి మహాత్మా గాంధీ స్వతంత్ర పోరాటానికి మద్దతునిస్తూ స్వతంత్ర పోరాటంలో చురుగ్గా పాల్గొని దేశం గర్వించదగ్గ నాయకుడిగా ఎదిగాడు అతి చిన్న వయసులోనే పార్లమెంట్లో అడుగుపెట్టి సంచలం సృష్టించాడు తన జీవిత కాలంలో 40 ఏళ్లకు పైగా కేంద్రంలో ఎన్నో ఉన్నతమైన పదవులు అనుభవించి రైల్వే శాఖ రక్షణ శాఖ వ్యవసాయ శాఖ



న్యాయశాఖ మరియు ముఖ్యంగా భారత ఉప ప్రధానిగా సేవలు అందించి తాడిత పీడిత వర్గాలకు హక్కులను అందించుటలో నిర్విరామంగా కృషి చేశారన్నారు. అంతటి ఘన కీర్తిగల మహనీయునీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యోగానంద, టిఆర్ అంజి, ఉగ్రప్ప, ఆంజనేయులు, రవి, పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘన నివాళి



## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 05**

స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త దళిత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్మించి బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్రమైన కృషి చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు.జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేద్దామని ఆయన కొనియాడారు.

# అయ్యా... మీ పాలనలో పెళ్ళకూరు అభివృద్ధి జరగాలి



## తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య....

**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 5.**

కూటమి పాలనలో పెళ్ళకూరు మండలంలోని 24 పంచాయతీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య అభ్యర్థించారు. శనివారం అమరావతి లోని క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. మండలంలోని దూర ప్రాంతాల్లో ఉన్న మారుమూల గ్రామాలకు లింక్ రోడ్లు అభివృద్ధి చేయాలని విన్నవించారు. దశాబ్దాలుగా మండలంలోని అన్నదాతలు కలలు కంటున్న చెంబేడు చెరువును రిజర్వాయర్ గా అభివృద్ధి చేసుకునేందుకు నిధులు వెచ్చించాలని కోరారు. చెంబేడు చెరువును రిజర్వాయర్ గా అభివృద్ధి చేసుకుంటే 17గ్రామాలకు త్రాగునీరు, సాగునీరు పుష్కలంగా సరఫరా అవుతాయని వివరించారు. మండల కేంద్రమైన పెళ్ళకూరులో మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, దూర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి గృహంతో పాటు శిథిలావస్థలో ఉన్న రెవెన్యూ కార్యాలయ భవనం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ భవనం, పశుసంవర్ధక శాఖ కార్యాలయ భవనం నిర్మాణాలకు నిధులు వెచ్చించి పెళ్ళకూరును పూర్తిస్థాయిలో అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముఖ్యంగా కలవకూరు- పుల్లూరు గ్రామాల వద్ద స్వర్ణముఖి నదిపై వంతెన నిర్మాణం కోసం నిధులు వెచ్చించాలని కోరారు. అలాగే శిరసనంబేడు, అర్ధమాల, చెన్నప్ప నాయుడుపేట ప్రాంతాల్లో ఏపీఐఐసీకి కేటాయించిన భూముల్లో కొత్త పరిశ్రమల స్థాపించి స్థానికులకు ఉపాధి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతుల ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతాల్లో స్వర్ణముఖి నదిపై చిల్లకూరు, తాల్వాయిపాడు గ్రామాల వద్ద చెక్ డ్యాములు నిర్మించి సాగునీరు పుష్కలంగా అందేలా అన్నదాతలకు సహకారం అందించాలని కోరారు. ఈ విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# బుచ్చి లో బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ...



## బడుగు బలహీన వర్గాలు, దళితుల కోసం జీవితాంతం పోరాడిన మహా నాయకుడు బాబు జగజీవన్ రామ్..

## దేశంలో హరిత విప్లవాన్ని తీసుకొచ్చిన దర్శనికుడు బాబు జగజీవన్ రామ్..

## ఎస్సీ ఎస్టీ, బీసి హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు భీమతాటి వెంకటరమణయ్య

**కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 5:**

భారత దేశపు మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రి, రాజ్యాంగ రూపశిల్పులలో ఒకరు, వ్యవసాయ మరియు రైల్వే శాఖలకు సుదీర్ఘ కాలం పాటు విశేషమైన సేవలు అందించిన గొప్ప నాయకులు బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు నెల్లూరు జిల్లాలో ఘనంగా నిర్వహించారు.నెల్లూరు జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యురాలు బట్ట ప్రవళిక, దళిత నాయకులు బీమా తాటి వెంకటరమణయ్య, బట్ట పాల్ విల్సన్, బుచ్చిరెడ్డిపాలెం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ సునీల్ గారు, గరి తోటి వెంకట్, పులివెందుల మల్లికార్జునరావు, కలపాటి కిషోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులందరూ కలిసి బాబు జగజ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రావు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల హృదయాలలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని వారు అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులందరికీ స్వీట్లు మరియు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఇటువంటి గొప్ప నాయకుడిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.

# మహా పురుషుల జయంతులు స్పూర్తిదాయకం

## సమరసత వేదిక అధ్యక్షులు నరసింహమూర్తి



**బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం ఏప్రిల్ 5**

మహా పురుషుల జయంతులు జరుపుకోవడం స్పూర్తిదాయకమని బుచ్చిరెడ్డిపాలెం సమరసత వేదిక అధ్యక్షులు నరసింహమూర్తి పేర్కొన్నారు. శనివారం వేదిక ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటితరం వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు వేదిక గౌరవ అధ్యక్షులు పి వెంకటరమణ కార్యదర్శి గండికోట సుధీర్ రాయపూడి శరత్ బాబు తమ తమ సందేశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేదిక కార్యకర్త శ్రీధర్

# శ్రీరాముని బోధనలు సమాజానికి ఆదర్శాలు

**నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 5**



శ్రీరామచంద్రుని ఆదర్శాలు బోధనలు సమాజానికి మార్గదర్శకాలని నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ అన్నారు. శనివారం బోసు బొమ్మ వద్ద కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన శ్రీరామ ఉత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమారుడిగా స్నేహితుడిగా సోదరుడిగా మంచి భర్తగా మంచి రాజుగా విధులు నిర్వహించిన శ్రీరాముడు ప్రపంచంలోనే ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు. అతని ఆదర్శాలు ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు పోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ట్రస్ట్ చైర్మన్ కేత సుబ్బారావు మాట్లాడుతూ పండగ రోజు అందరు ఆనందంగా ఉండాలని చీరలు బెడ్షీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాటూరు శ్రీనివాసులు. ఆనంద్, సత్యం. ప్రసాద్. నాగరాజు. బాబు. అంకిరెడ్డి .మారి.తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి కంభం రోడ్డు గుంతలు పూడ్చండి



బడుగు వెంకటేశ్వర్లు

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 05

కనిగిరి నుండి కంభం పోవు ఆర్ అండ్ బి రోడ్డు గుంతల మైపోయాయని వెంటనే వీటన్ని పూడ్చాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కనిగిరి అర్బన్ కాలనీ నుండి హనుమంతునిపాడు మారాపారిపల్లి వరకు గుంతలు ఏర్పడ్డాయని కొన్ని గుంతలు సుమారు రెండు అడుగుల్లోతు వరకు ఉన్నాయని మోటార్ బైకులు ఆటోలు ఈ రోడ్లో తిరగటం చాలా ప్రమాదకరంగా మారినాయని నిరంతరం రిపేర్లు వస్తున్నాయని తక్షణమే రోడ్డు మరమ్మతులు చేయాలని వీరు విజ్ఞప్తి చేశారు మోటార్ వాహనాలు ప్రమాదాలకు గురైవుతున్నాయని ఆర్టీసీ బస్సులు సైతం గుంతల్లో బస్సులు పోవడం కష్టంగా మారి పక్కన సైడ్ రోడ్డు తీసుకొని రోడ్డు మార్జిన్ లో వెళ్తున్నారని ఈ రోడ్డులో గ్రానైట్ క్వారీ లారీలు అదెక్కలోడుతో తిరుగుతున్నాయని ఈ ప్రమాదం వల్ల రోడ్లు తొందరగా దెబ్బతిని తెలిపారు జనవరి తర్వాత గుంతలు లేని రోడ్లను నిర్మిస్తామన్న ప్రభుత్వ హామీ అమలు చేయాలన్నారు ఓ వి రోడ్డు నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతుందని స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారుల దృక్యం చేసుకొని సకాలంలో రోడ్డు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.

## జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియామకం

నాగలాపురం -స్వర్ణ సాగరం, ఏప్రిల్ 05:



నాగలాపురం పట్టణంలోని పడమర హరిజనవాడ ఎస్.ఎం.సురేష్ ను సమాచార హక్కు చట్టం సాధన కమిటీలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమించినట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్ ఆదేశాలను జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఎం.సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడికి,జిల్లా అధ్యక్షుడికి, కృతజ్ఞతలు తెలుపుతూ,ప్రజల సమస్యలపై పోరాడతానని తెలిపారు.

## మాజీ మంత్రిని కలిసిన నాగలాపురం మండల నాయకులు



నాగలాపురం -స్వర్ణ సాగరం,ఏప్రిల్ 05:

పుంగనూరు శాసన సభ్యుడు మాజీ విద్యుత్ శాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి.రామచంద్ర రెడ్డికి ఇటీవల చేతికి గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొంది,గృహములో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి.రాజేష్ తో కలిసి నాగలాపురం మండల నేతలు తిరుపతిలోని స్వగృహానికి చేరుకుని కలిసి త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని ప్రజా సేవలోకి అంకితం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక సంఘ అధ్యక్షులు బీరేంద్ర వర్మ, సీనియర్ నేత భాను ప్రకాష్ రెడ్డి, నాగలాపురం మండల పార్టీ అధ్యక్షులు అపరంజిరాజు,సర్పంచ్ సుధా చిన్నదొరై, జెసిఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, స్కూల్ చైర్మెన్ ధనరాజ్ పాల్గొన్నారు.

## మార్ధండేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 05




మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి % కనిగిరి శ్రీ మార్తాండేశ్వర దేవస్థానం ఆలయ ఈఓ నరసింహా బాబు కనిగిరి హనుమాన్ భజన సంఘం ఆవరణలో ప్రతేక పూజలు నిర్వహిం చడం జరిగింది.అనంతరం ఆయనని ఘనంగా హనుమాన్ భజన సంగం అధ్యక్షులు గట్టుపల్లి మల్లికార్జున రావు కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దూళిపాళ్ళ వీర భద్రయ్య, దూళిపాళ్ళ మళ్ళీఖార్జున, సంగరాజు సాయి మనోజ్,సింగంపల్లి రాంప్రసాద్,సాధు చలపతి రావు,దూళిపాళ్ళ సుబ్రహ్మణ్యం, నారాయణ, కొలిపర్తి మారుతీ,గోంట్ల మల్లికార్జున రావ్, రాఘవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతి

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 5




నెల్లూరు జిల్లా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో నెల్లూరు వేదాయపాలెం లోని బాబు జగజ్జీవన్ రావ్118 జయంతిని పురస్కరించుకొని పూలమాల అలంకరణ కార్యక్రమం జరిగింది, పై కార్యక్రమంలో వేదిక కార్యవర్గ సభ్యులు కోడూరు సత్యం మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానత ల నిర్మూలన కోసం బాబు జగజీవన్ రామ్ కృషి చేశారని సుమారు 50 సంవత్సరాలు పాటు రాజకీయంగా సుదీర్ఘకాలం పనిచేశారని అనేక మంత్రి పదవులు అలంకరించారని ఎన్ని చేసినా చివరకు హిందూమతంలోనే కొనసాగారని ఆ మహనీయుని స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేసినారు వేదిక ఉపాధ్యక్షులు ముప్పిరాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కార్మికుల కోసం అనేక సంస్కరణలు చేశారని , భారతదేశ అనేకమంది మహనీయులకు పుట్టినిందని వారి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోష్ నాయకమని తెలియజేశారు మహిళా ప్రముఖ అన్నం భవానమ్మ మాట్లాడుతూ మహిళలు కార్మికులు కర్షకుల కోసం అనేక చట్టాలతో వారి అభివృద్ధికి బాటలు వేసినారని తెలియజేసినారు పై కార్యక్రమంలో అన్నం భవనమ్మ, దండి సీనమ్మ, బచ్చు నిరీష, కల్లూరు అనిత, కాసుల ఆదిలక్ష్మి, బిజ్జం రమణయ్య, గున్నం వెంకయ్య, శ్రీరామ్ మల్లికార్జున, రాజు, జయప్రకాష్ , రాజేంద్ర, కృష్ణమూర్తి, శ్రీనివాస్ మూర్తి, సుబ్బరాయులు మోవిడి శ్రీనివాసులు, ముప్పిరాల సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, కోడూరు సత్యం, కృష్ణమూర్తి, కార్యదర్శి కేశవులు పాల్గొన్నారు.

## పూతలపట్టులో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



స్వర్ణసాగరం పూతలపట్టు ఏప్రిల్ 5

పూతలపట్టు మండలం కేంద్రంలో అంబేద్కర్ భవనంలో శనివారం బాబు జగజీవన్ రామ్117 వ జయంతి వేడుకలు బాబు జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా డాక్టర్ జీవరత్నం స్థానిక సర్పంచి మా శిలామని మాట్లాడుతూ బాబుజ జగజీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త రాజకీయ వేత బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన బాబుజిగా ప్రసిద్ధుడు పార్లమెంట్లో 40 ఏళ్లు పాటు వివిధ మంత్రి పదవులు వ్యవహరించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించి ఆయన చేసిన సేవలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు మురుగేషం మాజీ సర్పంచ్ రాజేంద్రన్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ జైపాల్ దళిత నాయకులు షణ్ముగం గోవర్ధన్ ఉమాపతి నాగరాజా విశ్రాంతి సొసైటీ అధికారి వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

## పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ పర్యటన వివరాలు

ఐరాల ఏప్రిల్ 5 స్వర్ణసాగరం



ఐరాల మండలం నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామంలో వెలసియున్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు .మధ్యాహ్నం 12 గం:లకు ఐరాల మండలం కేంద్రంలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి ఆలయం కు విచ్చేసి స్వామివారి సేవలో పాల్గొంటారు. తరువాత మధ్యాహ్నం 1 గంటకి దివిటివారిపల్లి గ్రామమునకు విచ్చేసి పశువుల పండుగ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున మండలంలోని ప్రతి ఒక్కరు విచ్చేసి ఎమ్మెల్యే కార్యక్రమములను జయప్రదం చేయవలసిందిగా వి. గిరిధర్ బాబు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఐరాల మండలంవారు తెలియజేశారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

అమరాపురం స్వర్ణ సాగరం ఏప్రిల్ 5



మండల కేంద్రమైన అమరాపురం నందు అంబేద్కర్ స్మృతి వనంలో శనివారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను దళిత నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ముఖ్య అతిథులుగా ఏఎస్ఐ రామాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ మరియు దళిత నాయకులు జయకుమార్, ఆటో తిప్పయ్య, నారాయణ, కెంచప్ప, చన్నప్ప, నవీన్ ,నాగరాజు,రామచంద్రప్ప ,సురేష్, లింగరాజు, శకునప్ప, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు జగజ్జీవన్రామ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయులు ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసి మన హక్కులను కాపాడారని అలాంటి మహనీయుల అడుగుజాడల్లో మనమందరం నడిచి సమాజ హితం కోసం పాటుపడుదామన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారు చేసిన పోరాట ఫలితంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయన్నారు.

## నాగలాపురం మండలంలో ఎమ్మెల్యే అదిమూలం సుడిగాలి పర్యటన

నాగలాపురం స్వర్ణ సాగరం,ఏప్రిల్ 05:



గ్రామాల అభివృద్దే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు తారక మంత్రమని సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి.ఆదిమూలం అన్నారు.శనివారం ఎమ్మెల్యే కోనేటి.ఆదిమూలం నాగలాపురం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేశారు.ఉదయం 9 గంటలకు నాగలాపురం మండలం కాళంజేరి గ్రామానికి చేరుకొని ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు.తదుపరి 9.30 గంటలకు కృష్ణాపురం చేరుకొని సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు.అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించే పశువుల తొట్టెకు భూమి పూజ చేసి, అక్కడ నుండి నాగలాపురంలోని కోటవీధిలో నిర్మించిన సిసి రోడ్డును, మిరప తోట వద్ద నిర్మించిన సిమెంటు రోడ్డు ఎమ్మెల్యే ప్రారంభించారు.ఉదయం 11 గంటలకు ఎస్.ఎస్.పురం పంచాయతీలోని అడవి కండ్రిక వద్ద నిర్మించిన నూతన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.తదుపరి బాబా సాహెబ్ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్రంలో నిధులు కొరత ఉన్నా అభివృద్ధిలో తగ్గేది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరూపిస్తున్నారన్నారు. ప్రస్తుతం కళ్ళెదుట కనిపిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనం అని కొనియాడారు.ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో బాలాజీ నాయక్,మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్,ఎంపిటీసీ ప్రేమ సెల్వ కుమార్,పార్థిబాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు జనసేన,బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఎంఆర్ లో ఘనంగా స్నాతకోత్సవం వేడుకలు...

చిట్టమూరు మార్చి 05

చిట్టమూరు మండలం కొత్తగుంట లోని టిఎంఆర్ ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థల స్నాతకోత్సవం వేడుకలను ఘనంగా శనివారం ఘనంగా నిర్వహించారు.టిఎంఆర్ కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి,డైరెక్టర్ విజయలక్ష్మిల ఆధ్వర్యంలో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరి శక్తి,సామర్థ్యాల మీద వాళ్లకు నమ్మకం ఉండేలా, విజయం సాధించాలన్న సంకల్పంతో విద్యార్థి దశలో క్షేత్రస్థాయి నుండి అభినందించి ప్రోత్సహిస్తే,ఉన్నత స్థితికి చేరుకోవాలన్న ఆశయంతో ప్రాథమిక స్థాయిలో స్నాతకోత్సవం వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రహంతుల్లా,మేనేజర్ ఆశ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు,విద్యార్థని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో యల్లశిరమ్మ విగ్రహ ప్రతిష్ట

చిట్టమూరు మార్చి 05 ప్రతినిధి



చిట్టమూరు మండలం దరఖాస్తులో యల్లశిరమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈనెల 1వ తేదీ నుండి ఐదు రోజులు పాటు విగ్రహ స్థాపనకు సంబంధించిన కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన గ్రామస్తులు శుక్రవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. శనివారం పొంగళ్లను నిర్వహించారు. దరఖాస్తులో నూతనంగా నిర్మించిన ఆలయంలో గ్రామస్తులందరూ కలిసికట్టుగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు.ఈ సందర్భం గా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు.భారతీయ జనతా పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందించి,ఆధ్యాత్మిక చింతనతో అమ్మవారి విగ్రహాన్ని సొంత నిధులతో సమకూర్చగా కార్యక్రమాలన్నింటిలో పాలుపంచుకుని,కుటుంబ సమేతంగా విగ్రహ స్థాపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడంపై పలువురు అభినందించారు.పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు గ్రామస్తులు వసతులు ఏర్పాటు చేసి,తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

# బిజినెస్

## నూతన ఎగ్జిమ్ నిబంధనలు ప్రకటించిన ఆర్‌బీఐ




వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహించే చర్య ల్లో భాగంగా విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా)-1999 పరిధిలో ఎగుమతి, దిగుమతి లావాదేవీలకు సంబంధించి సవరించిన ముసాయిదా నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రతిపాదించింది. ఈ సవరించిన ముసాయిదా నిబంధనల ప్రకారం ఎగుమతిదారుకు గడువు తేదీ ముగిసిన రెండేళ్ల తర్వాత కూడా బకాయి సొమ్ము అందకపోయినా, అలా తాను అందుకోవాల్సిన సంచిత బకాయి రూ.25 కోట్లు దాటినా సంబంధిత ఎగుమతిదారుడు అడ్వాన్స్‌గా పూర్తి సొమ్ము చెల్లింపు లేదా వెనక్కి తీసుకోవడానికి వీలు లేని లెటర్ ఆఫ్ క్రెడిట్ హామీ పొందిన తర్వాత మాత్రమే మరిన్ని ఎగుమతులను ఆమోదించవచ్చు. అలాగే బంగారం, వెండి దిగుమతుల విషయంలో అధీకృత డీలర్ అడ్వాన్స్ చెల్లింపులు చేయడానికి ఇక ఏ మాత్రం అనుమతించరు. మరింతగా వ్యాపార సౌలభ్యం కల్పించడం లక్ష్యంగానే ఈ ముసాయిదా నిబంధనలు విడుదల చేసినట్టు ఆర్‌బీఐ తెలిపింది.

## చైనా స్టార్టప్‌ల తరహాలో ఆలోచించాలి



భారత స్టార్టప్ సంస్థలు ఆలోచనలు మారాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. చైనా తరహాలో డీప్ టెక్ స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సూచించారు. స్టార్టప్ మహాకుంబ్ కార్యక్రమంలో పియూష్ గోయల్ మాట్లాడుతూ.. దేశంలోని పలు స్టార్టప్ సంస్థలు ఫుడ్ డెలివరీ, బెట్టింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి యాప్‌లపై ఎక్కువగా ఆలోచన చేస్తోన్నాయన్నారు. ఇలాంటి వాటి వల్ల దిగువ శ్రేణి కార్మికులు తయారై సంపన్నులు కాలు బయటపెట్టకుండా ఆహారం పొందగలుతున్నారన్నారు. మరోవైపు చైనా చైనా సంస్థలు ఎఐ, ఇవిలు, సెమీ కండక్టర్ల రంగాలను ఎంచుకుంటున్నాయన్నారు. భారత్‌లో 1000 డీప్ టెక్ స్టార్టప్‌లు మాత్రమే ఉండటం ఆందోళనకరమన్నారు. ఇక్కడి యువతరం రూ.25 లక్షలు, రూ.50 లక్షలకు తమ గొప్ప ఆలోచనలను విదేశీ కంపెనీలకు అమ్మేసుకుంటున్నారన్నారు. మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలపై జెప్టో సిఇఒ అదిత్ పలిచా తీవ్రంగా స్పందించారు. విమర్శించడం తేలిక అంటూ వ్యాఖ్యానించారు. భారత స్టార్టప్‌లను తక్కువ చేయొద్దని, డీప్‌టెక్ సంస్థల వృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి సహాయం అందిస్తోందని తెలుపాలని ఇన్ఫోసిస్ మాజీ సిఎఫ్‌ఒ మోహన్‌దాస్ పారు ప్రశ్నించారు.

# మార్కెట్ ట్రంఫట్
# దాదాపు రూ.10 లక్షల సంపద నష్టం



ట్రంప్ సుంకాలు అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధానికి దారి తీయవచ్చని, అమెరికాను ఆర్థిక మాంద్యంలోకి నెట్టవచ్చన్న భయాందోళనలతో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చవిచూశాయి. భారత ఈక్విటీ సూచీలూ ఇందుకు అతీతమేమీ కాదు. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 1,054.81 పాయింట్ల మేర క్షీణించి 75,240.55 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి సూచీ 930.67 పాయింట్ల (1.22 శాతం) నష్టంతో 75,364.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.65 పాయింట్లు (1.49 శాతం) కోల్పోయి 22,904.45 వద్దకు జారుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ, ఇన్ఫోసిస్ వంటి మార్కెట్ దిగ్గజాలతో పాటు ఐటీ, మెటల్, ఫార్మా రంగ షేర్లలో ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు పాల్పడటం సూచీల భారీ నష్టాలకు కారణమైంది. ఈక్విటీ మదుపరుల సంపదగా భావించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9.98 లక్షల కోట్లు తగ్గి రూ.403.34 లక్షల కోట్లకు (4.73 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఈ వారంలో సెన్సెక్స్ 2,050.23 పాయింట్లు (2.64 శాతం), నిఫ్టీ 614.8 పాయింట్లు (2.61 శాతం) కోల్పోయాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోయాయి. టాటా స్టీల్ 8.59 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్ 6.15 శాతం పతనమైంది. ఎల్ అండ్ టీ, అదానీ పోర్ట్స్ 4 శాతానికి పైగా.. ఇండస్ఇండ్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్ 3 శాతానికి పైగా తగ్గాయి. ప్రధాన కంపెనీలతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి షేర్లలో మధ్యాహ్నం నుంచి అమ్మకాలు పోటెత్తాయి. దాంతో బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 3.08 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 3.43 శాతం క్షీణించాయి. రంగాల వారీ సూచీలన్నీ నేలచూపు చూశాయి. అత్యధికంగా మెటల్ 6.34 శాతం నష్టపోగా.. క్యాపిటల్ గూడ్స్, ఆయిల్ అండ్ గ్యాస్, కమోడిటీస్, ఇండస్ట్రియల్స్, ఎనర్జీ, రియల్టీ, ఐటీ సూచీలు 3 శాతానికి పైగా తగ్గాయి. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు క్షీణించి రూ.85.44 వద్ద ముగిసింది. ఈక్విటీ మార్కెట్లో నష్టాలు, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పెట్టుబడుల తరలింపు మన కరెన్సీకి గండికొట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా తగ్గాయి. బ్రెంట్ రకం క్రూడాయిల్ పీపా ధర ఒకదశలో 6.62 శాతం తగ్గి 65.50 డాలర్లకు దిగివచ్చింది. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి నేపథ్యంలో ఇంధన గిరాకీ తగ్గవచ్చన్న అంచనాలు ఇందుకు కారణమయ్యాయి. మన విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు 5 నెలల గరిష్ఠ స్థాయికి పెరిగాయి. మార్చి 28తో ముగిసిన వారం నాటికి ఫారెక్స్ నిల్వలు మరో 659.6 కోట్ల డాలర్ల మేర పెరిగి మొత్తం 66,539.6 కోట్ల డాలర్లకు చేరాయని ఆర్‌బీఐ వెల్లడించింది. నిల్వలు పెరుగుతుండటం వరుసగా ఇది నాలుగోవారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. వారి దేశంలోకి దిగుమతయ్యే ఔషధాలపైనా గతంలో ఎన్నడూ లేని విధంగా సుంకాలను త్వరలోనే విధిస్తామని తాజాగా ప్రకటించారు. ఈ నెల 2న సుంకాలు ప్రకటించిన సందర్భంలో ఔషధాలు, సెమీకండక్టర్లకు మినహాయింపునిచ్చిన పెద్దన్న.. ఆకస్మికంగా యూటర్న్ తీసుకోవడం ఈ రెండు ఇండస్ట్రీల వర్గాలను విస్మయానికి గురిచేసింది.

# గోల్డెన్ రూ. 56 వేలకు దిగిరానుందా.?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో అటు స్టాక్ మార్కెట్లు.. ఇటు ఎల్లో మెటల్స్.. మరోవైపు క్రూడ్ ఆయిల్ లాంటివి అన్ని కూడా అతలాకుతలం అవుతున్నాయి. యూఎస్ స్టాక్ మార్కెట్లతో పాటు మన దేశీయ మార్కెట్లు కూడా భారీ స్థాయిలో పతనం కాగా.. ఇప్పుడు బంగారం వంతు వచ్చింది. ఒక్క రోజులోనే 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1750 మేరకు తగ్గింది. అటు 22 క్యారెట్ల బంగారం కూడా రూ. 1610 మేరకు తగ్గుదల కనిపిస్తోంది. అలాగే బిజినెస్ ఎనలిస్టులు రాబోయే రోజుల్లో 40 శాతం మేరకు తగ్గి.. బంగారం ధరలు రూ. 56 వేలకు దిగే ఛాన్స్ ఉందని అంటున్నారు. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 83,990గా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 91,630గా ఉంది. ఇక బంగాలురు, చెన్నై, ముంబై, కేరళలో కూడా ఇదే ధర కొనసాగుతోంది. ఇక ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 84,140గా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 91,780గా కొనసాగుతోంది. వెండి ధరలు కూడా బంగారం బాటలో పయణిస్తున్నాయి. వరుసగా మూడు రోజుల్లో సుమారు రూ. 6100 మేరకు తగ్గింది వెండి ధర. లక్షల్లో కొనసాగిన వెండి ధరలు ఇప్పుడు రూ. 98,900కి చేరింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ. 1,07,900గా ఉంది. కేరళ, చెన్నైలోనూ ఇదే ధర కొనసాగుతోంది. ఇక ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో కేజీ వెండి ధర రూ. 98,900గా నమోదైంది.

# పంజాబ్‌కు ఝలక్

### రాజస్థాన్ ఘన విజయం
### జైస్వాల్ హాఫ్ సెంచరీ
### కట్టడి చేసిన బౌలర్లు




**చండీగఢ్:** ఐపీఎల్‌లో జోరు మీదున్న పంజాబ్ కింగ్స్‌కు గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (45 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 67) సీజన్‌లో తొలిసారి మెరవగా.. పేసర్ ఆర్చర్ (3/25) పదునైన బౌలింగ్‌తో దెబ్బతీశాడు. ఫలితంగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 50 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో రాజస్థాన్‌కిది రెండో గెలుపు కాగా.. పంజాబ్‌కు మూడు మ్యాచ్‌ల్లో తొలి ఓటమి. ముందు గా రాజస్థాన్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 205 పరుగులు చేసింది. రియాన్ పరాగ్ (25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 43 నాటౌట్), సంజూ శాంసన్ (26 బంతుల్లో 6 ఫోర్లతో 38) రాణించారు. ఫెర్గూసన్ 2 వికెట్లు తీశాడు. ఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 రన్స్ చేసి ఓడింది. నేహల్ వధేరా (41 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 62), మ్యాక్స్‌వెల్ (21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 30) ఆకట్టుకున్నారు. సందీప్, తీక్షణలకు రెండేసి వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఆర్చర్ నిలిచాడు.

**తొలి ఓవర్‌లోనే షాక్:** భారీ ఛేదనలో పంజాబ్ బ్యాటర్ నేహల్ వధేరా మాత్రమే పోరాడాడు. మ్యాక్స్‌వెల్ కాస్త సహకరించినా మిగతా వారంతా తీవ్రంగా నిరాశపరిచారు. పేసర్ ఆర్చర్ బుల్లెట్‌లాంటి బంతులతో తొలి ఓవర్‌లోనే ఓపెనర్ ప్రియాన్ష్ (0), కెప్టెన్ శ్రేయాస్ (10)లను బౌల్డ్ చేశాడు. కాసేపటికే స్టొయినిస్ (1)ను సందీప్ రిటర్న్ క్యాచ్‌తో అవుట్ చేయడంతో పంజాబ్ 26/3 స్కోరుతో కష్టాల్లో పడింది. అటు బంతికో పరుగు చొప్పున సాధించిన మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (17) ఏడో ఓవర్‌లో వెనుదిరగగా.. నేహల్, మ్యాక్స్‌వెల్ జోడీ ఆదుకునే ప్రయత్నం చేసింది. అయితే మధ్య ఓవర్లలో రాయల్స్ బౌలర్లు కట్టడి చేశారు. పదో ఓవర్‌లో మ్యాక్స్‌వెల్ 6,4, నేహల్ 6తో 19 రన్స్ వచ్చాయి. ఈ జోడీ అడపాదడపా బౌండరీలు సాధించడంతో పంజాబ్ విజయంపై ఆశలు పెట్టుకుంది. 33 బంతుల్లో ఓ సిక్సర్‌తో నేహల్ హాఫ్ సెంచరీ కూడా పూర్తి చేశాడు. కానీ వరుస ఓవర్లలో మ్యాక్స్‌వెల్‌ను తీక్షణ.. నేహల్‌ను హసరంగ అవుట్ చేశారు. వీరి మధ్య ఐదో వికెట్‌కు 88 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. అప్పటికి చివరి 4 ఓవర్లలో 70 రన్స్ కావాల్సి ఉండడంతో పంజాబ్‌కు పరాజయం తప్పలేదు.

**జైస్వాల్ అదుర్స్:** టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో టాపార్డర్ అదరగొట్టింది. అలాగే రియాన్ పరాగ్ డెత్ ఓవర్లలో వేగం కనబర్చడంతో జట్టు స్కోరు 200 దాటింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన ఓపెనర్ యశస్వీ జైస్వాల్ ఈసారి స్థాయికి తగ్గట్టుగా ఆడాడు. మరో ఓపెనర్ శాంసన్ సైతం రాణించడంతో ఆరంభంలో పంజాబ్ బౌలర్లు ఇబ్బందిపడ్డారు. నాలుగో ఓవర్‌లో జైస్వాల్ రెండు సిక్సర్లతో 19 రన్స్ సమకూరాయి. అలాగే ఈ సీజన్‌లో వికెట్ కోల్పోకుండా రాజస్థాన్ పవర్‌ప్లేలో 53 పరుగులతో నిలిచింది. చక్కగా కుదురుకున్న శాంసన్‌ను 11వ ఓవర్‌లో ఫెర్గూసన్ అవుట్ చేయగా తొలి వికెట్‌కు 89 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక చాహల్ ఓవర్‌లో జైస్వాల్ 4,6తో 40 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాడు.

ఆ తర్వాత 13వ ఓవర్‌లో జైస్వాల్ 6,4, పరాగ్ 4తో 17 రన్స్ వచ్చాయి. కానీ వరుస ఓవర్లలో రాజస్థాన్.. జైస్వాల్, నితీశ్ రాణా (12) వికెట్లను కోల్పోయింది. ఇక చివరి ఐదు ఓవర్లలో వేగం పెంచిన పరాగ్‌కు హెట్‌మయెర్ (20) జత కలిశాడు. అర్ష్‌దీప్ ఓవర్‌లో రెండు వరుస ఫోర్లు సాధించిన పరాగ్.. జాన్సెన్ ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లతో చెలరేగాడు. అయితే అదే ఓవర్‌లో అతడిచ్చిన క్యాచ్‌ను జాన్సెన్ అందుకోలేకపోయాడు. 19వ ఓవర్‌లో హెట్‌మయెర్ అవుటైనా.. చివరి ఓవర్‌లో పరాగ్ 6. జురెల్ (13 నాటౌట్) 6,4 కారణంగా 19 రన్స్ రావడంతో రాజస్థాన్ భారీ స్కోరందుకుంది.

**స్కోరుబోర్డు**

**రాజస్థాన్:** జైస్వాల్ (బి) ఫెర్గూసన్ 67, శాంసన్ (సి) శ్రేయాస్ (బి) ఫెర్గూసన్ 38, రియాన్ పరాగ్ (నాటౌట్) 43, నితీశ్ రాణా (సి) మ్యాక్స్‌వెల్ (బి) జాన్సెన్ 12, హెట్‌మయెర్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) అర్ష్‌దీప్ 20, జురెల్ (నాటౌట్) 13, ఎక్స్‌ట్రాలు: 12బీ మొత్తం: 20 ఓవర్లలో 205/4బీ వికెట్ల పతనం: 1-89, 2-123, 4-138, 4-185బీ బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-35-1, జాన్సెన్ 4-0-45-1, ఫెర్గూసన్ 4-0-37-2, మ్యాక్స్‌వెల్ 1-0-6-0, చాహల్ 3-0-32-0, స్టొయినిస్ 4-0-48-0.

**పంజాబ్:** ప్రియాన్ష్ ఆర్య (బి) ఆర్చర్ 0, ప్రభ్‌సిమ్రన్ (సి) హసరంగ (బి) కార్తికేయ 17, శ్రేయాస్ అయ్యర్ (బి) ఆర్చర్ 10, స్టొయినిస్ (సి అండ్ బి) సందీప్ 1, నేహల్ వధేరా (సి) జురెల్ (బి) హసరంగ 62, మ్యాక్స్‌వెల్ (సి) జైస్వాల్ (బి) తీక్షణ 30, శశాంక్ సింగ్ (నాటౌట్) 10, సుయాన్ష్ (సి) హెట్‌మయెర్ (బి) సందీప్ 2, జాన్సెన్ (సి) హెట్‌మయెర్ (బి) తీక్షణ 3, అర్ష్‌దీప్ (సి) హసరంగ (బి) ఆర్చర్ 1, ఫెర్గూసన్ (నాటౌట్) 4, ఎక్స్‌ట్రాలు: 15బీ మొత్తం: 20 ఓవర్లలో 155/9బీ వికెట్ల పతనం: 1-0, 2-11, 3-26, 4-43, 5-131, 6-131, 7-136, 8-145, 9-151బీ బౌలింగ్: ఆర్చర్ 4-0-25-3, యుధ్‌వీర్ 2-0-20-0, సందీప్ శర్మ 4-0-21-2, తీక్షణ 4-0-26-2, కుమార్ కార్తికేయ 2-0-21-1, హసరంగ 4-0-36-1.

# స్పోర్ట్స్

## ముంబైతో మ్యాచ్.. రిషబ్ పంత్‌కు జరిమానా..



లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు బిగ్ షాక్ తగిలింది.అతనికి ఐపిఎల్ యాజమాన్యం జరిమానా విధించింది. శుక్రవారం రాత్రి ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్ కు ఫైన్ వేసినట్లు బిసిసిఐ వెల్లడించిది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.22 ఉల్లంఘించినందుకు.. లక్నో కెప్టెన్ రిషబ్ పంత్‌కురూ.12 లక్షల జరిమానా విధించారు. అలాగే, లక్నో బౌలర్ దిగ్వేశ్ రాతీకి రెండో సారి ఫైన్ పడింది. దీంతో దిగ్వేశ్.. తన మ్యాచ్ ఫీజులో 50 శాతం ఫైన్ కట్టాల్సి వచ్చింది. దాంతోపాటు ఓ డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. అంతకుముందు పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ అతనికి ఫైన్ తోపాటు ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. దీంతో దిగ్వేశ్ ఖాతాలో డీమెరిట్ పాయింట్ల సంఖ్య రెండుకు చేరుకున్నది. కాగా, రాత్రి ముంబై జట్టుతో జరిగిన మ్యాచ్ లో లక్నో జట్టు 12 రన్స్ తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 191 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.